జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :173 | పేజీలు 8 | వెల : 5 | మార్చి 08 శనివారం 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజీ |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలూకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## జనసేనలో వైసిపి మాజీ ఎమ్మెల్యే
# పెండెం దొరబాబు

**పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక**

**అమరావతి:** వైసీపీలో ఉన్న కొందరు ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు, ప్రజాప్రతినిధులు ఇలా.. చాలా మంది ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి.. కూటమి పార్టీలో చేరుతున్నారు.. ఇప్పటికే టీడీపీ, జనసేన, బీజేపీలో పలువురు నేతలు చేరిపోయారు.. ఇక, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా జనసేనలో చేరిపోయారు.. గతంలోనే వైసీపీకి రాజీనామా చేసిన ఆయన.. ఈ నెల 3వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో భేటీ అయ్యారు.. ఈ సందర్భంగా పెండెం దొరబాబు చేరికకు పవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. శుక్రవారం అధికారికంగా జనసేన తీర్థం పుచ్చుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు..
పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు.. ఆయనతో పాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.. మరికొందరు నేతలు.. కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు మంత్రి నాదెండ్ల మనోహర్.. కాగా, గత ఏడాది ఆగస్టులో వైసీపీకి రాజీనామా చేశారు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు.. రెండు మూడు నెలలుగా పరిస్థితులు మారాయని.. అందుకే వైసీపీకి రాజీనామా చేశానని ఆయన స్పష్టం చేశారు.. నియోజకవర్గ అభివృద్ధి కోసం పిఠాపురంలోనే ఉంటానని పేర్కొన్నారు. ఇక, తనకు వెన్నుపోటు రాజకీయాలు తెలియదని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు, అభివృద్ధి కోసం పిఠాపురంలోనే ఉంటానని పేర్కొన్నారు.. అనుచరులు, కార్యకర్తలతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పుకొచ్చారు.. ఆ తర్వాత పవన్ కళ్యాణ్‌కు కలిసి జనసేనలో చేరికకు లైన్ క్లియర్ చేసుకున్న ఆయన.. తన అనుచరులతో కలిసి ఈ రోజు జనసేన గూటికి చేరారు.. ఇక, 2019 ఎన్నికల్లో పిఠాపురం నుంచి బరిలోకి దిగి విజయం సాధించారు దొరబాబు.. అయితే 2024లో జరిగిన ఎన్నికల్లో పిఠాపురం నుంచి జనసేనాని పవన్ కళ్యాణ్ బరిలోకి దిగడంతో.. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న దొరబాబుకు వైఎస్ జగన్ టికెట్ నిరాకరించారు. పవన్‌పై పోటీగా వంగా గీతను బరిలోకి దింపారు.. కానీ, ఈ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గ్రాండ్ విక్టరీ కొట్టిన విషయం విదితమే. తాజా పరిణామాలతో పిఠాపురంలో ఎలాంటి రాజకీయ వాతావరణం ఉంటుందో వేచిచూడాలి.




## పునర్విభజన పోరాటం కోసం జెఏసి

తమిళనాడు సిఎం స్టాలిన్ చొరవ


వివిధ రాష్ట్రాల సిఎంలకు లేఖలు రాసిన స్టాలిన్




## నాసా వ్యోమగాములను భూమ్మీదకు తీసుకు వస్తాం

మస్క్‌కు బాధ్యత అప్పగించానన్న ట్రంప్

## వైఎస్ వివేకా వాచ్‌మెన్ హత్యపై
# కేబినేట్‌లో సుదీర్ఘ చర్చ



**జగన్ కుట్రలపై అప్రమత్తంగా ఉండాలన్న సిఎం చంద్రబాబు**

**సాక్షులు వరుసగా చనిపోవడం వెనక కుట్ర ఉందన్న అనుమానం**

అమరావతి: వాచ్‌మెన్ రంగన్న మృతి ముమ్మాటికీ అనుమానాస్పదమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వివేకా హత్య కేసులో సాక్షులు వరుసగా మృతి చెందడంపై ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. మిగిలిన వారికి రక్షణ కల్పించాలని సిఎం డిజిపిని ఆదేశించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రత్యక్ష సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతిపై సుదీర్ఘ చర్చ జరిగింది. వివేకా హత్యకేసు సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోతున్న అంశంపై దాదాపు గంటపాటు చర్చ జరిగింది. రంగన్నను పోలీసులే చంపారంటూ తొలుత వార్తలు రావడంపై మంత్రివర్గంలో అనుమానాలు వ్యక్తమయ్యాయి. 'ఏ దురుద్దేశం లేకపోతే రంగన్న మృతిని పోలీసులకు ఎందుకు ఆపాదిస్తారు. రంగన్న మృతిని ప్రభుత్వానికి ఆపాదించాలనే కుట్ర ఉందని కొందరు మంత్రులు వ్యాఖ్యానించినట్టు సమాచారం. వివేకా కేసులో మరో సాక్షి దస్తగిరికి వచ్చిన బెదిరింపులపైనా చర్చ జరిగింది. వాచ్‌మెన్ మృతి వెనుక ఉన్న అనుమానాలను డీజీపీ.. మంత్రులకు వివరించారు. అనుమానాస్పద మృతేనని పోలీసుల విచారణలోనూ నిర్ధరణ అయిందన్నారు. ఈ సందర్భంగా సీఎం స్పందిస్తూ.. జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని పదేపదే చెబుతూ వస్తున్నానని గుర్తు చేశారు. పరిటాల రవి హత్యకేసులోనూ సాక్షులు ఇలానే చనిపోతూ వచ్చారని పేర్కొన్నారు. అనుమానాలతో కేసును ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై చర్చించారు. కేసు సీబీఐ పరిధిలో ఉన్నా.. సాక్షులను రక్షించాల్సిన బాధ్యతపై మనపై ఉందని సీఎం అన్నారు. సాక్షుల అనుమానాస్పద మృతి దురదృష్టకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. వివేకా హత్య జరిగిన రోజు జగన్, భారతిలను హైదరాబాద్ నుంచి
పులివెందులకు తీసుకొచ్చిన డ్రైవర్ కూడా చనిపోయిన అంశం ప్రస్తావనకు వచ్చింది. సుదూర ప్రయాణంలో జగన్, భారతీ వివేకా హత్యపై మాటల సంభాషణను డ్రైవర్ విన్నందునే తర్వాత అనుమానాస్పద మృతి చెందారని చర్చ జరిగింది. ఇలా ఇప్పటి వరకు ఆరుగురు చనిపోయారని ప్రస్తావనకు వచ్చింది. 2019, మార్చి 15వ తేదీ తెల్లవారుజామున మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి.. తన నివాసంలో దారుణ హత్యకు గురయ్యారు. మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనుండడంతో.. ఈ హత్య కేసు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఈ హత్య జరిగన సమయంలో వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. దీంతో ఈ హత్యను నాటి చంద్రబాబు ప్రభుత్వమే చేయించిందని మీడియాలో ప్రకటించారు. అంతేకాదు.. ఈ హత్య కేసును సీబీఐకి అప్పగించాలంటూ నాటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా అయితేనే.. ఈ హత్య వెనుక ఉన్న పాత్రదారులు, సూత్రదారులు బయటకు వస్తారన్నారు. అందుకోసం వైఎస్ జగన్ న్యాయస్థానాన్ని సైతం ఆయన ఆశ్రయించారు. ఇంతలో ఎన్నికలు వచ్చాయి.ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. దాంతో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ వెంటనే వైఎస్ వివేకా హత్య కేసును సీబీఐకి అప్పగించాలన్న తన పిటిషన్‌ను కోర్టు నుంచి వెనక్కి తీసుకున్నారు. అలాగే తన తండ్రి హత్య కేసులో దోషులను చట్టానికి పట్టించాలంటూ సోదరుడు సీఎం వైఎస్ జగన్‌ను వైఎస్ వివేకా కుమార్తె కోరింది. ఆ సమయంలో సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన సమాధానంతో ఆమె ఒకింత షాక్‌కు గురైంది.



## ఎక్సైజ్ కమిషనరేట్‌లో చదలవాడ రచ్చ

**టిడిపి అధిష్టానం సీరియస్...వివరణకు ఆదేశం**

**అమరావతి:** పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వ్యవహారంపై తెదేపా అధిష్ఠానం సీరియస్ అయింది. గురువారం ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో చదలవాడ హల్‌చల్ చేశారు. ఆయన వ్యవహరించిన తీరు సరికాదని పార్టీ అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఘటనపై వివరణ ఇవ్వాలని తెదేపా కేంద్ర కార్యాలయం ఆదేశించింది. అరవిందబాబు ఎక్సైజ్ కమిషనరేట్‌లో గురువారం సాయంత్రంరచ్చ రచ్చ చేశారు. ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్‌కుమార్ లేని సమయంలో ఆయన ఛాంబర్‌లోకి ప్రవేశించి రభస చేశారు. తొలుత యాంటీ రూమ్ లోపలికి వెళ్లి దిండ్లు తెచ్చుకున్నారు. ఛాంబర్‌లో కొంతసేపు సోఫాపై కూర్చున్న ఆయన ఆ తర్వాత నేలపై పడుకొని తాను చెప్పినట్లుగా ఆదేశాలివ్వాలంటూ భీష్మించారు. ఎక్సైజ్ ఉన్నతాధికారులు పదే పదే ఆయనకు సర్దిచెప్పేందుకు ప్రయత్నించినా వినలేదు. దీంతో ప్రభుత్వ, పార్టీ పెద్దల దృష్టికి ఈ విషయం వెళ్లింది. ఆయన్ను ఎక్సైజ్ కమిషనరేట్ నుంచి వెనక్కి రావాలని చెప్పేందుకు తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఒకరిద్దరు ఎమ్మెల్యేలు, మంత్రులు ఫోన్ చేసినా.. అరవిందబాబు స్పందించలేదు. గురువారం మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకూ ఈ హడావుడి, రభస చోటుచేసుకుంది. నరసరావుపేటలోని ఏపీఎస్‌బీసీఎల్‌కు చెందిన ఐఎంఎల్ డిపోలో పనిచేస్తున్న 10 మంది పొరుగు సేవల ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో తాను చెప్పిన వారిని నియమించాలంటూ ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్‌కుమార్‌కు మధ్యాహ్నం 1 గంట సమయంలో వినతిపత్రమిచ్చారు. తాను మళ్లీ గంటలో వస్తానని అప్పటికంతా కొత్త వారికి నియామక ఉత్తర్వులు సిద్ధం చేయాలని ఆదేశించారు.




## నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన

వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు

మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్ రెడ్డి




## ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

ప్రజాభవన్ వేదికగా భట్టి అధ్యక్షతన సమావేశం

ముఖ్య అతిథిగా హాజరు కానున్న సిఎం రేవంత్

కిషన్ రెడ్డి, బండి తదితరులను ఆహ్వానించిన భట్టి



## దక్షిణాధి ప్రాతినిధ్యం తగ్గించే
# కుట్రలు

**డీ లిమిటేషన్‌తో సీట్ల తగ్గింపునకు ఎత్తులు**

**దక్షిణ భారతంలో బిజెపికి 29 ఎంపి సీట్లే**

**ఎక్కడా అధికారంలో లేకపోవడంతో కక్షతీర్చుకునే ప్రయత్నం**

**ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,మార్చి7(ఆర్ఎన్ఎ): దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళ 'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన ప్రాతినిధ్యం లేదు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఆ పార్టీ సాధించిన 240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోందని రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం ఆదేశాల మేరకే దక్షణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్లు డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా
ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని అభిప్రాయపడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బిమారీ రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ది జరుగుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు.. 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడించారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉన్నారు.. ఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోడీ జన గణన చేస్తున్నారు.. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# పునర్విభజన పోరాటం కోసం జెఏసి

న్యూఢిల్లీ,: వచ్చే ఏడాది లోక్‌సభ పునర్విభజన జరగనున్న వేళ తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులోభాగంగా నియోజకవర్గాల పునర్విభజనపై జేఏసీ ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలకు సీఎం స్టాలిన్ శుక్రవారం లేఖ రాశారు. ఈ జేఏసీలో తమ పార్టీ అభ్యర్థులను సూచించాలని ఆ లేఖలో సీఎంలు, మాజీ సీఎంలకు ఆయన సూచించారు. అలాగే మార్చి 22 వ తేదీ చెన్నయిలో ఈ జేఏసీ తొలి సమావేశం జరగనుందని ఆ లేఖలో సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. అదే విధంగా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆ లేఖలో వారికి సీఎం స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. ఏపీ, తెలంగాణ, కేరళ, కర్నాటక, పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులకు ఆయన ఈ లేఖలు రాశారు. ÷రిలిక్‌సభ స్థానాల పునర్విభజనతో దక్షిణాదిలో ఆ స్థానాల సంఖ్య తగ్గనున్నాయని.. అలాగే ఉత్తరాధిలో వాటి సంఖ్య గణనీయంగా పెరగనున్నాయంటూ ఓ ప్రచారం అయితే వాడి వేడిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు తమిళనాడులో ప్రస్తుతం 39 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని.. పునర్విభజన అనంతరం వాటి సంఖ్య 31కి చేరుతోందంటూ సీఎం స్టాలిన్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో తమిళనాడు 8 లోక్ స్థానాలను0 కొల్పోనుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందులోభాగంగా మార్చి తొలి వారంలో ఈ అంశంపై చర్చించేందుకు చెన్నయిలో అఖిల పక్ష సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు హాజరయ్యాయి. కానీ బీజేపీ మాత్రం ఈ సమావేశానికి డుమ్మా కొట్టిన విషయం విదితమే. మరోవైపు సీఎం స్టాలిన్ చేసిన ఈ కీలక వ్యాఖ్యల నేపథ్యంలో ఆ మరునాడే కోయంబత్తురు పర్యటనకు వచ్చిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. పునర్విభజన అనంతరం దేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గించే ప్రయత్నం అయితే ఏమీ జరగదని ఆయన
కుండబద్దలు కొట్టారు. అంతేకాదు.. ప్రధాని మోదీ సైతం ఇదే అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదీకాక మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలంటూ విభజించే ప్రయత్నం చేస్తుందంటూ గత కొద్ది రోజులుగా ఓ వాదన సాగుతోంది. అంతేకాకుండా.. ఉత్తరాదిలో లోక్ సభ స్థానాలను పెంచడం ద్వారా.. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం చేస్తుందనే విమర్శలు సైతం వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారనే ఓ చర్చ అయితే సాగుతోంది.

# నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

హైదరాబాద్ :త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుం దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు
చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మిటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెఇప కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలిపెట్టవద్దు.. కుటుంబ రాజకీయాలు వద్దు.. ఇది మంచి సంప్రదాయం కాదని కిషన్ రెడ్డి సూచించారు. మహిళను శక్తిగా కొలిచే సంప్రదాయం ఒక్క భారత్‌లోనే ఉందని అన్నారు. ఇంటిని నడిపే మాతృమూర్తి మహిళ అని పొగిడారు. పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన అద్భుతంగా మహిళా మోర్చా నేతలు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మహిళలు బాగా పని చేశారు.. దేశ సరిహద్దుల్లో రక్షణ విభాగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు.. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు. మరోవైపు.. 2014-2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గ్జజె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు.. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్.. అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

హైదరాబాద్: పార్లమెంట్ మలివిడత సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెండింగ్ సమస్యలపై గళమెత్తేందుకు ఎంపిలు ఏకతాటిపై నడవాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఈక్రమంలో ప్రజాభవన్‌లో శనివారం అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పార్టీలకు ఆహ్వానం పంపించింది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం జరుగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. అలాగే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు.
అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఈసమావేశాన్ని నిర్వహించి రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ.. స్వయంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీలకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమావేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరుగనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. బీజేపీకి సంబంధించిన ఎంపీలను కూడా సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. అందులో ప్రధానంగా కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు కూడా ఆహ్వానాన్ని పంపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి వారిని సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. పార్లమెంటులో తెలంగాణ నుంచి బిజెపికి 8, కాంగ్రెస్‌కు 8మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అలాగే ఎఐఎం నుంచి అసదుద్దీన్ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిఆర్ఎస్‌కు కేవలం రాజ్యసభలో మాత్రమే సభ్యులు ఉన్నారు.

# డీపీవోల కేడర్ క్రమబద్ధీకరణ ప్రతిపాదనకు ఆమోదం

అమరావతి: డీపీవోల కేడర్ క్రమబద్ధీకరణ ప్రతిపాదనకు ఎపి కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతిపాదనలకు సైతం ఆమోదం తెలిపింది. డీపీవోలు నేరుగా రిపోర్టు చేసేలా కేడర్‌లో మార్పులపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పౌరసేవలు నేరుగా ప్రజలకు అందేలా చూసేలా కేడర్‌లో మార్పులకు ఆమోదం ఇచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం, అజెండాలోని 14 అంశాలకు ఆమోదముద్ర వేసింది. ముఖ్యంగా పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో డీపీవోలకు నేరుగా రిపోర్టు చేసేలా కేడర్‌లో మార్పు చేర్పుల నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.. కేడర్ రేషనలైజేషన్ పై ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ.. పౌరసేవలు నేరుగా ప్రజలకు అందేలా చూసేలా కేడర్ లో మార్పు చేర్పులకు నిర్ణయం తీసుకున్నారు.. ఇక, ఏపీ ప్రైవేటు యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లు 2025పై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది..మరోవైపు, కుప్పం నియోజకవర్గంలో రూ.5 కోట్లతో డిజిటల్ హెల్త్ నెర్వ్ సెంటర్ ఏర్పాటుపై వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.. సెంట్రల్ పూల్ లో 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల కోసం కేబినెట్ కు వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలు సమర్పించగా.. వాటికి ఆమోదముద్ర వేసింది.. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో ఎంఎస్ఎంఈ పార్క్ నిర్మాణం కోసం ఉచితంగా 27 ఎకరాల భూమి కేటాయించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. మరోవైపు, రాజమహేంద్రవరంలో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి ఉచితంగా 10 ఎకరాల భూమి కేటాయింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. గీతకులాలకు కేటాయించిన 335 మద్యం దుకాణాల్లో నాలుగు దుకాణాల్ని సొండి కులాల వారికి కేటాయిస్తూ చేసిన సవరణను ఆమోదించింది కేబినెట్ . 2024-29 ఏపీ టూరిజం ల్యాండ్ అలాట్మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది. 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రాజమహేంద్రవరంలో వ్యవసాయ కళాశాల ఉచిత భూ కేటాయింపు ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చింది. రాజమహేంద్రవరం పాత రైల్వే హ్యావలాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాల కేటాయింపునకు ఆమోదం ఇచ్చారు. మద్యం దుకాణాల్లో సొండి కులాలకు 4 షాపులు కేటాయింపునకు ఆమోదం దక్కింది. 2024-29 టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చారు.

# మహిళల సాధికారితకు పెద్దపీట



హైదరాబాద్: రాషట్ర మహిళలకు మంత్రి సీతక్క అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ రోజు మహిళలందరికీ శుభ దినం అని,మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది ఇందిరమ్మ రాజ్యం అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయం అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని
ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం ఫ్రీ ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చాం అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అభిప్రాయపడ్డారు. పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని సీతక్క చెప్పారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించామన్నారు. మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు. 21 వేల కోట్లకు పైగా రుణాలిచ్చాం.. వడ్డీలు, చక్ర వడ్డీలు అప్పుల బాధకు కుటుంబాలు బలి కాకుండా వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వంలో మహిళలందరూ సంతోషంగా ఉన్నారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘం అంటే ఆర్థిక భద్రత, సామాజిక రక్షణ.. మహిళా సంఘంలో చేరడం వలన ఒక సామాజిక భద్రత ఉంటుందని మంత్రి సీతక్క తెలిపారు. అందుకే 60 ఏళ్లు దాటిన మహిళలకు మహిళా సంఘంలో చేర్చుకుంటున్నామన్నారు. మహిళలు చదువు మానేసి అనేక రకాల మానసిక వేదన గురైన సందర్భాలు ఉన్నాయి.. కాబట్టి 15 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు కూడా మహిళా సంఘంలో సభ్యులుగా చేర్చుకునే అవకాశం కల్పించామని చెప్పారు. మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా
అందిస్తున్నామన్నారు. మహిళలు వంటగదికే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని సీతక్క తెలిపారు. అదానీ,
అంబానీలకే పరిమితం అయిన సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్లను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరి సోదరుడుగా అండగా ఉంటూ ప్రజా పాలన
అందిస్తున్నారని వెల్లడించారు. మహిళలు ఏ బిజినెస్ పెట్టుకోవాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఒక సోదరుడుగా అండదండగా నిలబడి పనిచేస్తున్నారు.. మహిళలంతా ఈ ప్రభుత్వాన్ని దీవించండని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# దమ్మింటే సభకు వచ్చి నిజాలు మాట్లాడాలి

అమరావతి::జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై జనసేన నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, జనసేన నేత బోలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ... సత్తెనపల్లి ఇంచార్జి కూడా కానీ అంబటి రాంబాబు పవన్‌పై మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. వైసీపీ పాకిస్థాన్ లాంటిదని.. కూటమి ఇండియా లాంటిదంటూ వ్యాఖ్యలు చేశారు. మీరు సభకు రావాలి సమస్యలపై మాట్లాడాలి. బయట ప్రెస్‌మీట్ పెట్టి ఇష్టానుసారం మాట్లాడడం సరికాదు. వైసీపీ లీడర్లు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని ఎమ్మెల్యేలు హెచ్చరించారు. 2019 నుంచి 2024 వరకు 5 సంవత్సరాలు రాష్ట్రం చీకటిలో ఉందన్నారు. జగన్ పుట్టగానే ఎంపీ గానో ఎమ్మెల్యే గానో పుట్టలేదని.. తండ్రి పదవి అడ్డంపెట్టుకుని అక్రమ ఆస్తుల సంపాదించింది జగన్ అంటూ విరుచుకుపడ్డారు. బియ్యం దొంగలంతా వైసీపీలోనే ఉన్నారన్నారు. చంద్రశేఖర్ రెడ్డి, శ్రీ రంగనాథ్ రాజు, పేర్ని నాని బియ్యం దొంగలు కాదా అని ప్రశ్నించారు. నాదెండ్ల మనోహర్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత అక్రమ బియ్యం రవాణాని అరికట్టారన్నారు. 'నువ్వు ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసావ్.. డయా ఫాంవాల్ అంటే ఏంటో తెలియదు నీకు' అంటూ అంబటినిప్రశ్నించారు. కోట్లాది మంది రైతుల కుటుంబాలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అండగా నిలిచారన్నారు. జగన్ సొంత నియోజకవర్గంలో కూడా రైతులకు బాసటగా పవన్ కళ్యాణ్ నిలిచారని తెలిపారు. వైసీపీలాగా ప్రతిసారి ఎన్నికలకు ఒక స్టంట్ చేసే అలవాటు తమకు లేదన్నారు. కోడి కత్తి, గులాకారాయి, బాబాయి హత్యని అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చింది జగన్ అంటూ దుయ్యబట్టారు. ఋషికొండలో ప్యాలెస్ ఎందుకు కట్టారని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు జగన్ ఆస్తులెంత.. లేనప్పుడు ఆస్తులెంత అని నిలదీశారు. గత 5 సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కూడా ఏ రోజు చెప్పలేదని మండిపడ్డారు. అధికారం ఇచ్చిన వారికి సేవ చేయడం మన బాధ్యత అని చెప్పుకొచ్చారు. జగన్ రాష్ట్రానికి, ఆయన నియోజకవర్గానికి ఏం చేశారో
చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో పోస్టలు వైసీపీ ప్రారంభించిందని అన్నారు. హౌస్‌కు వచ్చి ప్రజాసమస్యలపై మాట్లాడాలని ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. వైసీపీ నాయకులు మాట్లాడ దల్చుకుంటే రాజకీయంగా మాట్లాడాలని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మడి నాయకర్ అన్నారు. వైసీపీ ఉన్న 5 సంవత్సరాలు ఎన్ని పరిశ్రమలు తెచ్చారని.. ఈ ఆరు నెలల్లోనే లోకేష్ ఎన్ని తెచ్చారు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఈ రాష్ట్రాన్ని తయారుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం, అమరావతి విషయంలో తాము ఇచ్చిన హామీలు నిలుపుకుంటామని స్పష్టం చేశారు. కోట్లాది రూపాయలు పవన్ కల్యాణ్ రైతులు కోసం సొంత డబ్బులు ఇచ్చారని... వైసీపీ ప్రజల సొమ్మును దిగమింగారంటూ వ్యాఖ్యలు చేశారు. సీబీఎన్, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు.

# నాడు వద్దు.. నేడు ముద్దా..?

హైదరాబాద్: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్ వద్దన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడు అధికారంలోకి రాగానే ఎల్ఆర్ఎస్ ముద్దు అంటున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత పుట్ట హర్షవర్ధన్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో హర్షవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డితో పాటు ఆయన మంత్రివర్గం గతంలో చెప్పినట్టు ఎల్ఆర్ఎస్ వంద శాతం ఉచితంగా, తెలంగాణ ప్రజలపై ఎటువంటి భారం పడకుండా, ఎట్లాంటి ఫీజులు వసూలు చేయకుండా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కొత్త పెట్టుబడులు దేవుడెరుగు ఉన్న పెట్టుబడులు తరలిపోతున్నాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో పెట్టుబడులు వస్తే.. రేవంత్ పాలనలో పెట్టుబడులు తరలిపోతున్నాయి. కక్షపూరిత చర్యలు మానుకుని సీఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టాలి అని సూచించారు. గర్వంగా చెప్తున్నాం.. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్టం దేశంలోనే నంబర్ వన్‌గా ఉఉందన్నారు. కేసీఆర్ పాలనలో 9 ఏండ్లలో రూ. 4 లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో మల్టీ నేషనల్ కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో అవినీతి, దోపిడీ, విధ్వంస పాలన నడుస్తోందని ధ్వజమెత్తారు. ప్రీమియర్ ఎనర్జీస్, అమరరాజ లాంటి కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. కాంగ్రెస్ పాలనలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. హైడ్రా వలన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ కుదేలైందని చెప్పారు. గతంలో ఎల్ఆర్ఎస్ వద్దన్న కాంగ్రెస్ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ వసూలు చేస్తోందని.. రెవెన్యూ కోసం గచ్చిబౌలి లాంటి ప్రాంతాల్లో 400 ఎకరాలు అమ్మకానికి పెట్టారని హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు.

## శ్రీవిద్య చదువుకు కేటీఆర్ అండ.. రెండేళ్ల ఫీజు చెల్లింపు

హైదరాబాద్: సరైన పత్రాలు లేకపోవడం హైదరాబాద్ సనత్ నగర్ దాసారం బస్తీకి చెందిన మల్లెల శ్రీవిద్య అడ్మిషన్‌ను స్కూల్ యాజమాన్యం రద్దు చేసింది. బాగా చదువుకోవాలని ఆశపడ్డ శ్రీవిద్యకు ఆధార్ రూపంలో ఎదురైన సమస్య గురించి పత్రికలో వచ్చిన వార్తకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తన కార్యాలయ సిబ్బందిని శ్రీవిద్య ఇంటికి పంపించి తల్లిదండ్రులతో మాట్లాడించారు. ఆధార్, బర్త్ సర్టిఫికేట్ ఇప్పించడంలో సహాయం చేస్తామన్నారు. ఇంతేకాదు శ్రీవిద్య తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న కేటీఆర్, ఆమె చదువు ఆగిపోవద్దనే ఉద్దేశంతో రెండు సంవత్సరాల స్కూల్ ఫీజును చెల్లించారు. భవిష్యత్తులో శ్రీ విద్య చదువుకు అయ్యే ఖర్చులను తానే భరిస్తానని చెప్పారు. కేటీఆర్ చొరవతో సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి అవసరమైన సర్టిఫికెట్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.తమ సమస్య గురించి తెలుసుకుని శ్రీవిద్య జీవితానికి కొత్త వెలుగు అందించిన కేటీఆర్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. పత్రికలో వార్త వచ్చిన తరువాత అధికారులు నామమాత్రంగానే స్పందించారని చెప్పారు. రెండు సంవత్సరాల ఫీజు ముందే కట్టడంతో పాటు భవిష్యత్తులోనే శ్రీవిద్య చదువుకు అయ్యే పూర్తి ఖర్చును భరిస్తానన్న కేటీఆర్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్వీట్

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. కీలక నిందితులుగా ఉన్న మాజీ ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన ప్రభాకర్ రావు, ఒక మీడియా సంస్థ అధినేత శ్రవణ్ కుమార్ అమెరికా నుంచి మరో దేశానికి వెళ్లినట్టు అధికారులు గుర్తించారు. రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేయడానికి కావల్సిన ప్రక్రియను సీఐడీ పూర్తి చేసి సీబీఐకి అందజేసింది. త్వరలోనే సీబీఐ రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనుంది. రెడ్ కార్నర్ నోటీస్ సీబీఐ ఇవ్వగానే ఏ దేశంలో ఉన్న దొరికిపోతారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాద్ పోలీసులు పంపిన రెడ్ కార్నర్ నోటీస్ వినతిని సీబీఐకి సీఐడీ పంపించింది. కాగా.. ఈ కేసులో నిందితులుగా ఉన్న ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్ అమెరికాలో తలదాచుకున్న విషయం తెలిసిందే. వీరిని విచారణ జరిపితే ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు వాస్తవాలు బయటపడతాయని హైదరాబాద్ పోలీసులు భావించారు. అయితే వారిని అమెరికా నుంచి హైదరాబాద్ రప్పించేందుకు.. అలాగే వీరిద్దరినీ తమకు అప్పగించాలని ఇప్పటికే సీబీఐకి సీఐడీ అధికారులు లేఖ రాశారు. సీబీఐకు కావాల్సిన సమాచారాన్ని అందజేశారు. సీబీఐ రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చిన తర్వాత అమెరికాలో ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకోవాలనే ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పుడు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు అమెరికా నుంచి వేరొక దేశానికి పారిపోయారని సమాచారం ఉంది. దీంతో హైదరాబాద్ పోలీసులు, సీఐడీ అధికారులు దీనిపై దృష్టి సారించారు. సీబీఐకి మరో లేఖను రాసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చేందుకు ఇప్పటికే ప్రక్రియ అంతా పూర్తి అయ్యింది. హైదరాబాద్ పోలీసులు సీఐడీకి సమాచారం ఇస్తే.. ఆ ప్రక్రియను పూర్తి చేసిన సీఐడీ.. దాన్ని సీబీఐకి అందజేసింది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చే అధికారం సీబీఐకి ఉన్న నేపథ్యంలో ఈ వారంలోనే రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారి రెడ్ కార్నర్ నోటీసులు ఇస్తే నిందితులు ఏ దేశంలో ఉన్నా కూడా వారిని కస్టడీలోకి తీసుకునే ఛాన్స్ ఉంటుంది. గత కొంతకాలంగా ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముందుకు సాగని పరిస్థితి. ఈ కేసులో అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ ప్రణీత్ రావు, టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీగా పనిచేసిన రాధాకిషన్ రావును అదుపులోకి తీసుకుని విచారణ జరిపి వారిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. కొద్దిరోజుల క్రితమే వీరంతా కూడా బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌ను విచారిస్తే ఇందులో రాజకీయ నేతల ప్రమేయానికి సంబంధించి ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంటుంది. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన వెంటనే వీరిద్దరూ కూడా అమెరికాకు పారిపోయారు. ఇప్పుడు అమెరికా నుంచి మరోదేశానికి పారిపోయారనే సమాచారం హైదరాబాద్ పోలీసులకు అందింది. రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చాక ఏ దేశంలో ఉన్నా కూడా వీరిద్దరినీ అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది.

# స్థానిక సమస్యలపై సిపిఎం పోరుబాట

**కాకినాడ:** స్థానిక సమస్యలపై సీపీఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర శుక్రవారం కాకినాడలోని సుందరయ్య భవన్ వద్ద ప్రారంభమైంది. సీపీఎం నేతలు హరిబాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, ఎం.రాజశేఖర్, క్రాంతి, వి.రాజబాబు, రాజా, తదితరులు ఈ యాత్రలో పాల్గొన్నారు. కాకినాడ రూరల్ తూరంగి మీదుగా తాళ్లరేవు మండలం చొల్లంగి, చోల్లంగి పేట, మట్లపాలెం తదితర ప్రాంతాల్లోని దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలలో సిపిఎం నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోయలేని భారాలు వేస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దుయ్యబట్టారు. తొమ్మిది నెలల పాలనలో కూటమి ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచారని, అదానీ స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని విమర్శించారు. కాకినాడ రూరల్ తూరంగి మీదుగా తాళ్లరేవు మండలం చొల్లంగి, చోల్లంగి పేట, మట్లపాలెం తదితర ప్రాంతాల్లోని దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలలో సిపిఎం నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీల సమస్యతో పాటు, త్రాగునీటి ఇబ్బందులను సిపిఎం బృందానికి స్థానికులు తెలియజేశారు. అనంతరం ఉపాధ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనికి తగిన వేతనాలు రావడం లేదని, పూర్తిస్థాయిలో ఉపాధి పనులు కల్పించడం లేదని ఈ సందర్భంగా పలువురు ఉపాధి కూలీలు సిపిఎం బృందం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. సైకిల్ యాత్ర బృందం మత్స్య కారులను కలుసుకోగా తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్స్యకారులకి తక్షణమే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకినాడకు సముద్రం అతి సమీపంలో
ఉన్న 10 వేల మత్స్యకార కుటుంబాలు సముద్రం మీద ఆధారపడి జీవిస్తున్నాయని, పరిహారం అందించాలని అన్నారు. మండుటెండలో సైతం సైకిల్ యాత్ర ఉత్సాహంగా సాగుతోంది.
సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన ప్రజా చైతన్య యాత్రలను ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి పోరాటాలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కాకినాడ సుందరయ్య భవన్ నుండి సైకిల్ యాత్ర ప్రారంభమైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సైకిల్ యాత్ర కాకినాడ నుండి బయలుదేరి ఈరోజు, రేపు తాళ్లరేవు మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించి ప్రజలను కలిసి స్థానిక సమస్య లను అడిగి తెలుసుకుంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మండలాల్లో, పట్టణ ప్రాంతాల్లో పాదయాత్రలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి 10 నెలలు గడిచినా ఉపాధి కల్పనపై చిత్తశుద్ధి లేదని, ధరలు అదుపులో ఉండడం లేదన్నారు. మరొకవైపు కరెంట్ చార్జీల భారాలు విపరీతంగా వేస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ గురించి గొప్పగా చెప్పడం తప్ప ఏ ఒక్క హామీ అమలు చేయకపోగా, సంక్షేమ పథకాలకు కోత విధిస్తున్నారని పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలో కూడా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వేసవి తీవ్రత పెరగకుండానే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ప్రజలను చైతన్య పరుస్తూ తమ యాత్రలు 17 వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ప్రజలంతా తమ సమస్యలను సిపిఎం దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం దృష్టికి వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి ఈనెల 22 నుండి 28 వరకు వివిధ రూపాల్లో ఆందోళన చేపడతామన్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్, మే నెలల్లో సమరశీల పోరాటానికి సిద్ధం అవుతామన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, జిల్లా నాయకులు దువ్వ శేషబాబ్జి, కె.ఎస్. శ్రీనివాస్, ఎం. రాజశేఖర్, పలివెల వీరబాబు, సిహెచ్. రాజకుమార్, నీలపాల సూరిబాబు, సిహెచ్. రమణి లతో పాటు డి. క్రాంతి కుమార్, తిరుమలశెట్టి నాగేశ్వర్రావు, కె. సింహాచలం, కె. వీరబాబు, కె. సత్తిరాజు, మలకా రమణ, మేడిశెట్టి వెంకట రమణ, టి. రాజా, జయరాం, భూలక్ష్మి, రెడ్డి, రామకృష్ణ , సుబ్రహ్మణ్యం, కృష్ణాజీ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీలకు ఇవ్వాలి

**ఈటలను వేధించి ఎందుకు బటయకు పంపారు**

**బీసీలపై కవిత మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది : ఎంపీ రఘునందన్‌రావు**

సిద్దిపేట,: రాజకీయ లబ్ధికోసం బీసీలపై ప్రేమ ఉన్నట్టు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతున్నారు.. తప్పు బీసీలకు అన్యాయం చేసింది బీఆర్ఎస్ పార్టీనేనని ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. కవితకు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్‌తో మాట్లాడి పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీకి ఇప్పించాలని కవితకు సవాల్ విసిరారు. బీసీలకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శలు చేశారు. గజ్వేల్ పట్టణంలో శుక్రవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. శాసనసభలో పార్టీ ప్రతిపక్ష నాయకుడిని బీసీ నేతకు ఇవ్వండి. శాసన మండలిలో కూడా మరో బీసీ నేతకు ఇవ్వాలని ఛాలెంజ్ చేశారు. ఇచ్చిన నాలుగు మంత్రి పదవులు బీసీలకు ఎందుకు ఇవ్వరని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఈటెల రాజేందర్ బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు బీసీల్లో పెద్ద సామాజిక వర్గానికి చెందిన ఈటెలను మధ్యలోనే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేసీఆర్ కుటుంబానికి పదవులు కావాలి.. మరి బీసీలకు పదవులు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ రోజు ఫామ్‌హౌస్ చర్చలో కేసీఆర్‌తో తాను చెప్పిన విషయంపై కవిత మాట్లాడాలని సవాల్ విసిరారు.

ఉదయం

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారు..!!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. మార్చి 12వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.

మార్చి 27వ తేదీ వరకూ ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన కేబినెట్ భేటీ సుదీర్ఘంగా కొనసాగుతోంది. ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొత్తగా 10,950 విలేజ్ లెవల్ ఆఫీసర్ పోస్టులు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలకు 217 పోస్టులు మంజూరు చేస్తూ కేబినెట్ తీర్మానం చేసింది.

10 జిల్లా కోర్టులకు 55 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది. మరోవైపు రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బృందం మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై కాంగ్రెస్ హైకమాండ్ తో చర్చించనున్నది. ఆశావహుల సంఖ్య భారీగా పెరగడంతో ఎటూ తేల్చుకోలేక పోతున్నట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా ఎంపీలు, ఎమ్మెల్యేలు వెళ్లనున్నారు.

# ఎమ్మెల్సీ గా దాసోజు శ్రావణ్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

కేసీఆర్ ఒక్క సీటుకే పోటీ చేయాలని నిర్ణయిస్తే ఇప్పటికే పార్టీ అభ్యర్థి పైన నిర్ణయానికి వచ్చినట్లు స్పష్టం అవుతోంది. ప్రధానంగా దాసోజు శ్రావణ్ కు ఖాయంగా కనిపిస్తోంది. కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో గవర్నర్ కోటాలో శ్రావణ్ కు ఎమ్మెల్సీ సీటు పైన నిర్ణయం తీసుకున్నారు. ఆ తరువాత న్యాయ పరమైన అంశాలతో అవకాశం దక్కలేదు. ఇప్పుడు బీసీకే సీటు ఇవ్వాలని గులాబీ బాస్ నిర్ణయించారు. దీంతో శ్రావణ్ తో పాటుగా జోగు రామన్న, బిక్షమయ్య గౌడ్ సైతం సీటు ఆశిస్తున్నారు. ప్రస్తుతం పదవీ కాలం ముగియనున్న సత్యవతి రాథోడ్ పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్సీ వర్గం నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్, రసమయి బాల కిషన్ పేర్లు చర్చకు వచ్చాయి. దీంతో, పోటీ అభ్యర్థుల పై కేసీఆర్ నిర్ణయం రాజకీయంగా ఉత్కంఠ పెంచుతోంది.

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. 2025-26 వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. ఈ సమయంలోనే, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు అటు సీఎం రేవంత్, ఇటు కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు. నాలుగు స్థానాలు కాంగ్రెస్ మిత్రపక్షాలకు దక్కే అవకాశం ఉంది. బీఆర్ఎస్ కు ఒక సీటు దక్కనుంది. దీంతో కేసీఆర్ కొత్త వ్యూహం అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. తెలంగాణలో అయిదు ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ సీట్లకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయింది. కాంగ్రెస్ కు నాలుగు, బీఆర్ఎస్ కు ఒక సీటు దక్కనుంది. కాగా, కాంగ్రెస్ నుంచి ఒకటి సీపీఐకు ఖరారు అయింది. ఎంఐఎంకు మరో సీటు దక్కుతుందా లేదా అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఇదే సమయంలో కాంగ్రెస్ నుంచి మూడు స్థానాల పైన కసరత్తు చేస్తున్నారు. సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తూ అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. అయితే, బీఆర్ఎస్ కు ఒక స్థానం దక్కటం ఖాయంగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ ఇద్దరు అభ్యర్థులను బరిలో నిలిపే అవకాశం పైన చర్చ చేస్తున్నట్లు సమాచారం.

అసెంబ్లీలో బీఆర్ఎస్ కు 39 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఉంది. తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కు దగ్గరయ్యారు. వీరి పైన అనర్హత వేటు వేయాల ని కోరుతూ బీఆర్ఎస్ కోర్టుకు వెళ్లింది. సుప్రీంకోర్టు తాజాగా ఈ కేసులో నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22 లోగా నోటీసుల పైన సమాధానం ఇవ్వాలని సూచించింది. ఇదే సమయంలో కేసీఆర్ కొత్త స్కెచ్ సిద్ధం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన ఒత్తిడి పెంచే విధంగా రెండు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేసేందుకు సిద్ధం అవుతున్నట్లు గులాబీ పార్టీ నేతల సమాచారం. సుప్రీంలో వీరి కేసు కీలక దశకు చేరిన సమయంలో కేసీఆర్ నిర్ణయం ఆసక్తి కరంగా మారుతోంది.

## ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యాయపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినేట్ భేటీ కొనసాగుతోంది.

కాగా, మాల, మాదిగ, డక్కలి ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు.

అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు మందకృష్ణ మాదిగ తెలుగునాట ఆ పోరాటంలో ముందు ఉండి అందరిని నడిపించారు.

# మంచి నడవడికతో పోలీసుశాఖ ప్రతిష్టను పెంచాలి

- జిల్లాకు కేటాయించిన పి.ఎస్.ఐ లకు జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్

బద్వేలు ఉదయం ప్రతినిధి



అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో ఇటీవల శిక్షణ పూర్తి చేసుకొని, జిల్లాకు కేటాయించిన 7 మంది ప్రొబేషనరీ సబ్ ఇన్సెపెక్టర్లు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్ పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్చాన్ని అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ శాఖలోకి కొత్తగా చేరుతున్న నూతన ప్రొబేషనరీ ఎస్.ఐ లు రేనాటి శివనాగిరెడ్డి, డి.జగదీశ్వర రెడ్డి, డి.అనిల్ కుమార్, జి.ప్రణయ్ కుమార్ రెడ్డి, జి.సూర్యనారాయణ రెడ్డి, ఎం.నాగ కీర్తన, ఎం.సుబహాన్ లకు అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా, అంకిత భావం, క్రమశిక్షణ, నిజాయతీ, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రజలకు అత్యుత్తమ పోలీస్ సేవలు అందించి, పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంపొందేలా విధి నిర్వహణ చేయాలని సూచించారు. ప్రాక్టికల్ ట్రైనింగ్ లో బేసిక్ పోలీసింగ్ విధానం గురించి పూర్తి స్థాయిలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. జిల్లాకు రిపోర్టు చేసిన పి.ఎస్.ఐ లతో వారి చదువు నేపధ్యం, శిక్షణ ఏవిధంగా సాగినది, శిక్షణలో నేర్చుకున్న అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. శిక్షణలో ఎక్కువగా సాంకేతిక అంశాలు గురించి అవగాహన పొందినందున, సాంకేతికతను వినియోగించుకొని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని, విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, నేరస్థులు శిక్షింపబడే విధంగా కేసుల దర్యాప్తులో సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు.

# బీసీ బిల్లుకు క్యాబినెట్ ఓకే మార్చి12 నుంచి అసెంబ్లీ

ఉగాది నుంచి భూభారతి చట్టం అమలు..!!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




స్థానిక సంస్థలు విద్య ఉద్యోగాల్లో 42% కోటాకు కేబినెట్ ఆమోదంవచ్చే అసెంబ్లీ సమావేశాల్లో వేర్వేరుగా రెండు బిల్లులు ప్రవేశపెట్టాలని నిర్ణయంఎస్సీ వర్గీకరణ బిల్లుకు కూడా గ్రీన్సిగ్నల్.నాగార్జునసాగర్ హైవే నుంచి శ్రీశైలం హైవే మధ్య ఫ్యూచర్ సిటీ7 మండలాలు, 56 గ్రామాలతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీకొత్తగా 10,954 విలేజ్ లెవల్ ఆఫీసర్స్ పోస్టులు. వీఆర్వో, వీఆర్ఏలుగా చేసిన వారికి చాన్స్ఇందిరా మహిళా శక్తి మిషన్, టూరిజం పాలసీలకు ఆమోదంఒకే గొడుగు కిందికి సెర్ప్, మెప్మా. ట్రిపుల్ ఆర్ వరకుహెచ్ఎండీఏ పరిధి

రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్స్టిట్యూట్ సొసైటీ పరిధిలో495 పోస్టులు

డీలిమిటేషన్పై త్వరలో అఖిలపక్ష భేటీ

టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట ఆలయ బోర్డు

రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు

సీఎం అధ్యక్షతన దాదాపు ఏడు గంటలపాటు సమావేశం హైదరాబాద్, బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే రెండు బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వాటికి సంబంధించిన ముసాయిదా బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. హెచ్ఎండీఏ పరిధిని రీజినల్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాలనే ప్రతిపాదనకు ఓకే చెప్పింది.

7 మండలాలు, 56 గ్రామాలతో దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ఎఫ్సీడీఏ, ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అదేవిధంగా గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించేందుకు గాను 10,954 గ్రామ పరిపాలన అధికారుల జీపీవో, నియామ కానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఒక్కో రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవోను నియమించాలని నిర్ణయించింది.

గతంలో వీఆర్వో, వీఆర్ఏలుగా పని చేసిన వారికి ఇందులో అవకాశం ఇవ్వనున్నారు. ఇందిరా మహిళా శక్తి మిషన్ 2025 పాలసీకి కేబినెట్ఆమోదం తెలిపింది. టీటీడీ బోర్డు తరహాలో యాదగిరిగుట్ట లక్ష్మినరసింహ స్వామి ఆలయ బోర్డు ఏర్పాటుకు ఓకే చెప్పింది. అందుకు వీలుగా తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రిలీజియస్ ఇన్స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్ యాక్ట్ - 1987 కు సవరణలు చేయాలని నిర్ణయించారు.

ఇది కూడా రానున్న అసెంబ్లీ సమావేశాల్లోనే సవరించనున్నారు. దీంతో పాటు టూరిజం పాలసీ 2025-30కు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. సెక్రటేరియెట్లో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశమైంది. దాదాపు ఏడు గంటల పాటు ఈ సమావేశం కొనసాగింది. పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం రాత్రి మీడియాకు వెల్లడించారు.

డీలిమిటేషన్పై అఖిలపక్ష సమావేశం:

డీలిమిటేషన్పై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కేబినెట్లో నిర్ణయించారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనలో కేంద్ర ప్రభుత్వం దురాలోచన చేస్తున్నదని. దక్షిణ, ఉత్తర భారతదేశంలో ఒక్కోలా సీట్లు పెరిగేలా వ్యవహరిస్తున్నదని మంత్రులు పొంగులేటి, పొన్నం మండిపడ్డారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి, సీట్ల పెంపు దేశవ్యాప్తంగా ఒకేలా జరిగితే ఒక అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కేబినెట్లో నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎలాంటి భేషజాలు లేకుండా అన్ని రాజకీయ పార్టీలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మాజీ మంత్రి జానారెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. దక్షిణ భారతదేశంలో ఉన్న రాష్ట్రాలకు నష్టం కలిగే విధంగా కేంద్రం వ్యవహరిస్తున్న తీరుపై కొట్లాడుతామని స్పష్టం చేశారు.

హెచ్ఎండీఏ 11 జిల్లాల్లోకి

హెచ్ఎండీఏ పరిధిని రీజినల్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం 11 జిల్లాలు, 104 మండలాలు, 1355 గ్రామాలతో హెచ్ఎండీఏ పరిధి పెరుగనుంది. ఈ విస్తరణతో కొత్తగా 332 రెవెన్యూ గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలోకి రానున్నాయని మంత్రులు తెలిపారు. ఓఆర్ఆర్కు ఇన్నర్ సైడ్ ఉన్నదంతా కోర్ తెలంగాణగా, ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ ఆర్ వరకు అదనంగా 2 కి.మీ బఫర్ ఏరియా మొత్తం అర్బన్ గా. మిగిలిన ప్రాంతాలు మున్సిపాలిటీలు కాకుండా, రూరల్ తెలంగాణగా ఉంటుందని పేర్కొన్నారు.

నాగార్జునసాగర్ హైవే నుంచి శ్రీశైలం హైవే మధ్య ఫ్యూచర్ సిటీ.

ఫ్యూచర్ సిటీ డెవెలప్‌మెంట్ అథారిటీ ఎఫ్సీడీఏ,ని ఏర్పాటు చేస్తూ కేబినెట్లో నిర్ణయం తీసుకున్నారు. 7 మండలాలు, 56 గ్రామాలతో ఈ అథారిటీ ఉంటుంది. నాగార్జునసాగర్ హైవే నుంచి శ్రీశైలం హైవే మధ్యన ఉన్న దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీకి రెగ్యులర్, ఔట్ సోర్సింగ్ కలిపి 90 పోస్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

ఎస్సీ, బీసీ డ్రాఫ్ట్ బిల్లులకు ఆమోదం:

ఎస్సీ కులాల వర్గీకరణపై డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ మార్చి 2న తమ రెండో నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఫిబ్రవరి 3న కమిషన్ ఇచ్చిన మొదటి నివేదికలో చేసిన సిఫారసులను ఎలాంటి మార్పులు చేర్పులు లేకుండా యథాతథంగా ధ్రువీకరించిందన్నారు. వివిధ వర్గాల నుంచి వచ్చిన 71 విజ్ఞప్తులను రెండో విడతలో కమిషన్ పరిశీలించిందని పేర్కొన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలోని అంశాలపై కేబినెట్ లో చర్చించామన్నారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా నిపుణుల సలహాలతో బిల్లు ముసాయిదాకు తుది మెరుగులు దిద్దాలని అధికారులను సీఎం ఆదేశించారని ఆయన తెలిపారు.

బీసీల రిజర్వేషన్లకు సంబంధించి రెండు డ్రాఫ్ట్ బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేలా ముసాయిదా బిల్లుకు.. విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే మరో ముసాయిదా బిల్లుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. వేర్వేరుగా ఈ రెండు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని తీర్మానం చేసినట్లు వివరించారు. 2017 లో అసెంబ్లీ ఆమోదించిన రిజర్వేషన్ల పాత బిల్లును వెనక్కి తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

మహిళలకు కొత్త పాలసీ:ఇందిరా మహిళా శక్తి మిషన్ 2025 పాలసీకి కేబినెట్ఆమోదం తెలిపింది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యానికి తగ్గట్టు కొత్త పాలసీని రూపొందించింది. స్వయం సహాయక సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో, పట్టణ ప్రాంతాల్లో మెప్మా ఆధ్వర్యంలో తమ కార్యకలాపాలు చేపడుతున్నాయి. ఇకపై రాష్ట్రంలోని అన్ని మహిళా శక్తి సంఘాలను ఒకే గొడుగు కిందికి తీసుకు రానున్నారు. ఇందిరా మహిళా శక్తి సంఘాల్లోని సభ్యుల రిటైర్మెంట్ వయస్సును 60 నుంచి 65 ఏండ్లకు పెంచి. గ్రూప్ ల్లో చేరే కనీస వయసును 18 నుంచి 15 ఏండ్లకు తగ్గించారు. ఈ మేరకు కేబినెట్లో నిర్ణయం తీసుకున్నారు.ఘనంగా మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ:

తెలంగాణ టూరిజం పాలసీ 2025u2030కి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 27 స్పెషల్ టూరిజం ఏరియాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.

## మా చెల్లి అక్రమాలకు అమ్మ అండ: జగన్

ఎపి, ఉదయం న్యూస్



తల్లి విజయమ్మను ముందు పెట్టుకుని తన పంతం నెగ్గించుకోవడానికి చెల్లి షర్మిల అక్రమ చర్యలకు పాల్పడుతున్నారని మాజీ సీఎం జగన్ జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ హైదరాబాద్ బెంచ్‌కు నివేదించారు.

సరస్వతి పవర్ వాటాల వివాదంలో తల్లి ఆవేదనను అర్థం చేసుకోగలమని, అయితే చెల్లి షర్మిల వెనకుండి చేయిస్తున్న అక్రమాలను అడ్డుకోవడానికే ఈ పిటిషన్ వేశానని పేర్కొన్నారు. వాటాదారుల పేర్లు సవరించి, తమ వాటాలు పునరుద్ధరించాలని జగన్ కోరారు.

# రూ. 35 లక్షల విలువ గల 34 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## ముగ్గురు స్మగ్లర్ల అరెస్టు రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం

బద్వేలు ఉదయం ప్రతినిధి



కడప జిల్లా బద్వేలు అటవీ ప్రాంతంలో 34 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో మేరకు ఆర్ ఐ చిరంజీవులు కు చెందిన ఆర్ ఎస్ ఐ పి.నరేష్ టీమ్ గురువారం నుంచి బద్వేలు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. సి.రామాపురం సమీపంలో ఎద్దులబోడు వద్ద రెండు మోటారు సైకిళ్లపై ముగ్గురు వ్యక్తులు కనిపించారు. వీరు టాస్క్ ఫోర్స్ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది వెంబడించి పట్టుకున్నారు. ఆ చుట్టుపక్కల పరిశీలించగా 34 ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారిని కడప జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. వారి నించి మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దుంగలతో సహా స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. వీటి విలువ రూ. 35లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ కేసును ఎస్ ఐ రఫీ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వేసవికాలం సమతుల ఆహారమే మేలు:

**డాక్టర్. తిరుపతిరావు**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

అసలే వేసవి కాల రోజు రోజుకూ ఎండలు ముదురుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రమైన ఎండలు, వడగాల్పులు సైతం పెరుగుతాయి. అందువల్ల ఈ కాలంలో మనం తీసుకునే ఆహారం అత్యంత కీలకం. అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు శరీరం డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. చెమట అధికరగా ఉత్పన్నమవుతుంది. శరీరంలోని లవణాలు తగ్గిపోతాయి. ఫలితంగా వడదెబ్బ భారినపడే అవకాశం ఉంది. వేసవి తాపాన్ని తట్టుకోలేక చాలామంది చల్లని పదార్థాలు తీసుకుంటూ ఉంటారు. ఇది ఇంకో చేటు కల్గిస్తుంది. వేసవిలో చర్మ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంది. ఇవన్నీ ఎదుర్కొనాలంటే మన రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా ఉండాలి. అందుకు ప్రతిఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవాలి.

వేసవికాలం అంటేనే చాలామందికి భయం వేస్తుంది. వేడిగాలులు, ఉక్కపోత, అధిక చెమటతో ఉక్కిరి బిక్కిరి అవుతుంటాం. కాలాన్ని మార్చటం మన చేతుల్లో లేదు. మన జీవన శైలిలో భాగంగా మన నడక, నడత, ఆహారం, వ్యాయామం, నిద్ర అన్నింటినీ కాలానుగుణంగా మార్చుకోవాలి. రక్షిత మంచినీరు, మంచి పౌష్టికాహారం తీసుకోవటం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. మనం తినే ఆహారమే మన ఆరోగ్యాన్ని కాపాడుతుంది ఆనటంలో ఎలాంటి సందేహం లేదు. మన శరీరం కాలానుగుణంగా వాతావరణానికి అలవాటు పడేలా ఉండాలి. ఈ క్రింది వాటిని పాటిస్తే ఆరోగ్య సంరక్షణ పదిలం.

రక్షిత మంచినీరు మన శరీరంలో 70 శాతం నీరు ఉంటుంది. ఇది అధిక ఉష్ణోగ్రతను తగ్గించటంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఈ నిల్వలను కాపాడుకుంటే మన ఆరోగ్యానికి తిరుగుండదు. ఈకాలంలో తరచూ నీటిని ఎక్కువగా తాగుతుండాలి. అప్పుడు శరీరం డీహైడ్రేషన్ కు గురికాకూడదు. నిర్లక్ష్యం చేస్తే వడదెబ్బకు గురౌతారు. ఒక్కోసారి కోమాలోకి సైతం వెళ్లే ప్రమాదం ఉంటుంది. మరీ నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం కూడా సంభవించవచ్చు.



తాజాపండ్లు: నీరు, పోషకాలశాతం ఎక్కువ ఉన్న ఆహారం తీసుకోవాలి. తాజాపండ్లు, కూరగాయలు ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. పుచ్చకాయ, కర్బూజ, బొప్పాయి, జామ, అరటిపండు, వాటర్ యాపిల్, ద్రాక్ష మొదలైనవి ఎక్కువగా తీసుకోవాలి. నిమ్మ, నారింజ, బత్తాయి, కమలా పండ్ల రసాలు శ్రేయస్కరం. ప్రకృతిపరంగా లభించే పండ్లు, పండ్ల రసాలు అన్ని విధాలుగా మంచిది. రాగులు, జొన్నలు మొదలైన చిరు ధాన్యాలు తీసుకోవటం కూడా మంచిదే. ఇవి శక్తిని ఇస్తాయి. ఎండల్లో నిస్సత్తువ ఉండదు.

ద్రవపదార్థాలు: వేసవిలో పెరుగు తీసుకోవటం వల్ల శరీరం చల్లబడుతుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు కూడా మెరుగు పడుతుంది. పుదీనాతో కలిపి తీసుకుంటే ఎక్కువ లాభాలుంటాయి. ఉల్లిపాయలు కూడా శరీరాన్ని చల్లబరుస్తాయి. ఉల్లిని నిత్యం ఆహారంలో భాగంగా తీసుకుంటే వడదెబ్బ తగలదు. మజ్జిగ శరీరంలోని జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులో ప్రోబయెటిక్స్ అధికంగా ఉంటాయి. కొబ్బరినీళ్లు ఈకాలంలో తరచూ తీసుకోవాలి. వీటిలో ఉండే ఖనిజ లవణాలు ఎక్కువ శక్తిని ఇస్తాయి. వడగాల్పులు, వేడిగాలుల నుంచి శరీరాన్ని రక్షిస్తాయి.

పటిష్టమైన రోగ నిరోధక వ్యవస్థ: వేసవిలో బలమైన రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసుకోవాలి. ఖనిజలవణాలు అధికంగా ఉండేలా చూసుకోవాలి. ఆహారంలో పాలు, గుడ్లు, టమోటా, నారింజ, పసుపు రంగు కూరగాయలు, చిలకడదుంప, చేపలు మొదలైనవి తీసుకోవాలి. ఇవేకాకుండా బ్లాక్ బెర్రీ, బ్లూ బెర్రీస్‌లు తినటం చాలామంచిది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇంకాను ఆహారంలో సొరకాయ, దోసకాయ, బీరకాయ, పొట్లకాయ మొదలైన కూరగాయలు వినియోగించటం ఎంతో మంచిది. ఈ విధమైన ఆహారాన్ని ఎక్కువగా సలాడ్ రూపంలో తీసుకోవటం మంచిది.

పోషకాల ఆహారం శ్రేయస్కరం

విటమిన్ ఎ: ఇది కంటి చూపును, రోగ నిరోధక వ్యవస్థను పటిష్టపరుస్తుంది. కాప్సికం, పాలు, గుడ్లు, టమాటా, ముదురు ఆకుపచ్చ కూరగాయలు, నారింజ, పసుపు కూరగాయలు, క్యారెట్, చిలగడదుంప వంటివి సమృద్ధిగా తీసుకోవాలి.

విటమిన్ సి: ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ఫ్రీ రాడికల్స్‌ను న్యూట్రల్ చేయడానికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని రక్షిస్తుంది. ఉసిరి, మామిడి, నారింజ, కివి, నిమ్మకాలు, గ్రేప్‌ఫ్రూట్, టమోటాలు, ద్రాక్ష, బంగాళదుంపలు, స్ట్రాబెర్రీలు, బ్రోకలీ, బొప్పాయిలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది.

విటమిన్ ఇ: పొద్దుతిరుగుడు విత్తనాలు, బాదం, వేరుశెనగ, పీనట్ బటర్, గుమ్మడికాయ గింజలు, క్యాప్సికం, బీట్‌రూట్, ఆకుకూరల్లో ఇది ఎక్కువగా లభిస్తుంది. ఇది శరీరంలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది.

# మహిళల సంక్షేమం కోసమే శుక్రవారం సభ

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

మహిళల సమస్యలు పరిష్కరించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు శుక్రవారం సభ ద్వారా సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కరీంనగర్ లోని జగ్జీవన్ రావ్ కాలనీ అంగన్ వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మహిళలతో మాట్లాడారు. అంగన్ వాడీ కేంద్రంలో జరిగే ఈ సభకు వస్తే మహిళలకు అన్ని ఆరోగ్య విషయాలు తెలుస్తాయన్నారు.

మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, ఊరు.. తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు తమ భోజనంలో అన్ని పోషక పదార్థాలు ఉండేలా చూసుకోవాలన్నారు.

గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి మొదటి వెయ్యి రోజులు పోషకాహారం తీసుకుంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు.

సమతుల్య ఆహారం తీసుకుంటే మందుల అవసరం ఉండదని.. గర్భిణులు తప్పనిసరిగా కాల్షియం, ఐరన్



మాత్రలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 54 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్నామని.. మహిళలు విధిగా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ పరీక్షలే ప్రైవేట్ ఆసుపత్రిలో చేయించుకుంటే రూ.40 వేలకు పైగా ఖర్చు అవుతాయన్నారు.

బీపీ, షుగర్, రక్తహీనత తదితర వైద్య పరీక్షలతో పాటు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలతో పాటు అన్ని రకాల మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మార్చి నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు, ప్రాథమిక పాఠశాలలకు పిల్లలను పంపించాలని సూచించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించారు.

ప్రాథమిక పాఠశాల సందర్శన

కిసాన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. బోధనా తీరును అడిగి తెలుసుకున్నారు. పలు పాఠ్యాంశాలను ప్రశ్నించగా చిన్నారులు సరైన సమాధానం చెప్పడంతో కిసాన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ పాఠశాలలోనే అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయడం కోసం అదనపు గది నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డీడబ్ల్యువో సబిత, మెప్మా పీడీ వేణుమాధవ్, డిప్యూటీ డిఎంహెచ్వో సుజాత, డిసిపిఓ పర్వీన్, పిఓ సనా తదితరులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రాయచోటి, మార్చి 7: (ఉదయం ప్రతినిధి)**

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి రాయచోటి, మార్కెట్ యార్డ్ నందు కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాఫెడ్ వారి అధ్వర్యంలో ఏపి మార్కెఫెడ్ జిల్లాలో కంది పండించి ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతుల నుండి ప్రభుత్వం మద్దతు ధరపై ఒక క్వింటాల్ 7,550/-రూపాయలకు



కందులు కొనుగోలు చేయటుకు అనుమతించిందన్నారు. కావున జిల్లాలో కంది పండించిన రైతులందరూ 07వ తేదీ శుక్రవారం నుండి రాయచోటి,లక్కిరెడ్డిపల్లె,నిమ్మనపల్లె మరియు ములకలచెరువు కేంద్రాలలో కందుల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు.

రైతులు రైతు సేవ కేంద్రంలో తమ పేర్లను నమోదు చేయించుకోని కందుల కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు కందులు విక్రయించుకోవచ్చునన్నారు.

ఈక్రాప్ నమోదు చేసుకున్న రైతుల నుండి మాత్రమే కందులు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.

రైతులు కందులలో తేమశాతం 12% లోపల ఉండేలా చూడాలన్నారు. పంట నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని కంది పంట వేసిన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9052567983ని సంప్రదించవచ్చునన్నారు.

# మహిళా సాధికారతను ప్రోత్సహించాలి

**రాయచోటి, మార్చి 7:(ఉదయం ప్రతినిధి)**

అన్ని రంగాలలో మహిళా సాధికారతను సాధించే దిశగా మహిళల స్వతంత్ర నిర్ణయాలను ప్రోత్సహించాలని ఎస్బిఐ చీఫ్ మేనేజర్ ఎస్డివిఎస్ జగదీష్ అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని... శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాయచోటి ప్రధాన బ్రాంచ్ నందు సాయి ప్రశాంత్ హాస్పిటల్ మరియు డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వారు సంయుక్తంగా ఖాతాదారులు మరియు ఇతరులు దాదాపు 200 మందికి ఉచితంగా జనరల్ హెల్త్ చెకప్ మరియు కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ వీరాంజనేయులు ఈ వైద్య పరీక్షలను చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎస్బిఐ చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ... నేటి సమాజంలో మహిళలు బహుముఖ పాత్రలు పోషిస్తూ అన్ని రంగాలలో




తమ సత్తా చాటుతున్నారని చెప్పారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు చీఫ్ మేనేజర్ మరియు బ్యాంకు సిబ్బందికి ఖాతాదారులు తమ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు, ఏఎల్డిఎం వన్నూరు భాష, బ్యాంకు మరియు ఆసుపత్రి సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

# నారాయణ పాఠశాలలో మహిళల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక నారాయణ పాఠశాలలో ఏజిఎం రమేష్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఉమెన్స్ డే మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ పాల్గొని దేశాభివృద్ధిలో మహిళల ఉన్నత స్థానం ఉందని మన భారతదేశంలో స్త్రీలను పూజ్యులుగా భావిస్తారని , స్త్రీలను గౌరవించడం మన బాధ్యత అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏ.ఓ జాకీర్ హుస్సేన్ వైస్ ప్రిన్సిపల్ అనురాధ మరియు ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొని మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అఖిలపక్ష ఐక్యవేదిక

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఈరోజు ఉదయం అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఇంటికి వచ్చి ఐక్యవేదిక సభ్యులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే జయరాములు కుటుంబం. మరుగుగున పడ్డ %B.C% మాజీ ఎమ్మెల్యేలను వెలుగులోకి తెచ్చిన సందర్భాన్ని గుర్తు చేస్తూ జయరాములు కూతురు భరణి మాట్లాడుతూ, 40 సంవత్సరాలుగా వనపర్తికి దూరంగా ఉన్న మేము కూడా పట్టించుకోని మా నాన్న పేరు గానీ, డాక్టర్ బాలకృష్ణయ్య పేరుగాని, అయ్యప్ప పేరుగాని, మిగతా ఎమ్మెల్యే పేర్లు వెలుగులోకి తేచ్చిన ఐక్యవేదిక నాయకులను మనస్ఫూర్తిగా మా కుటుంబం తరఫున అభినందనలు, ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. అలాగే %జ.వీ% మీటింగ్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మా నాన్న పేరు పెట్టడాన్ని, హాస్పిటల్ కు డాక్టర్ బాలకృష్ణయ్య పేరు పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని, ప్రతిపాదించిన ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి కి, తెలంగాణ ముఖ్యమంత్రి కి, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆమె తెలిపారు. మీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు కూతుర్లు అరుణ, రోహిణి, భరణి, కుమారుడు వశిష్ట, అల్లుళ్ళు రంగస్వామి అలాగే ఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాబు గౌడ్, ఐక్యవేదిక సభ్యులు వెంకటేశ్వర్లు, కొత్త గోళ్ళ శంకర్,గౌని కాడి యాదయ్య, విజేత రాములు, నరసింహ, తేజ వర్ధన్ యాదవ్, దేశి తిమ్మన్న, బొడ్డుపల్లి సతీష్,శివకుమార్, బాలు, రాజేష్ యాదవ్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## బద్వేలు నియోజకవర్గం కాశినాయన మండలం వెలసిన శ్రీ అవధూత కాశినాయన ఆశ్రమం వద్ద ఉన్న వసతి భవనాలను తొలగిస్తున్న ఫారెస్ట్ రెవెన్యూ అధికారులు...

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



గత కొన్ని సంవత్సరాలుగా టైగర్ జోన్ లో ఆశ్రమం మరియు ఆశ్రమ భవనాలు ఉన్నాయంటూ ఆశ్రమ నిర్వాహకులకు నోటీసులు అందించిన అధికారులు...భవనాలను కూల్చివేయొద్దు అంటూ అడ్డుకున్న స్వామీజీలు మరియు భక్తులు...భక్తుల ఆందోళన మధ్య కొనసాగుతున్న కూల్చివేతలు...ధార్మిక సంస్థలకు బోర్డు ఏర్పాటు చేస్తానని చెప్పిన మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉన్న ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌ఈ విధంగా భక్తుల మనోభావాలు దెబ్బతినేలా చేస్తుంటే మాలాంటి సాధు సందువులకు నమ్మకంమీ మీద మీ ప్రభుత్వం మీద నమ్మకం కోల్పోతున్నాము ఇప్పటికైనా జ్యోతి క్షేత్రాన్ని రక్షించి భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా కాపాడాలని కోరారు

## సిల్వర్ జూబ్లీ క్లబ్ ప్రెసిడెంట్ ఎం సత్యశిలరెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా సాయి షటిల్ బ్యాట్ మెంటల్ పోటీలకు ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా ఐపీఎస్ సూపర్డెంట్ ఆఫ్ గిరిధర్ పాల్గొన్నారు




**ఉదయం న్యూస్ వనపర్తి**

ఐపీఎస్ సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ ఆర్ గిరిధర్ సార్ కి బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా స్వాగతం పలికిన సిల్వర్ జూబ్లీ క్లబ్ ప్రెసిడెంట్ సత్యశీల రెడ్డి క్లబ్ సభ్యులుసిల్వర్ జూబ్లీ క్లబ్ వనపర్తి ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీ కీర్తిశేషులు శ్రీమతి శ్రీ నారమ్మ నర్సి రెడ్డి – శంకరమ్మ మరియు బాదం పాండు రంగయ్య స్మారక ఉమ్మడి జిల్లా స్థాయి షటిల్ బ్యాట్ మెంటన్ పోటీలు తేదీ 7/3 /2025 రోజు ఇండోర్ స్టేడియంలో శ్రీ ఆర్ గిరిధర్ ఐపీఎస్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వనపర్తి మరియు సిల్వర్ జూబ్లీ క్లబ్ ప్రెసిడెంట్ ఎం సత్య శీలా రెడ్డి రెడ్డి క్లబ్ సభ్యులందరూ కలిసి ప్రారంభించడం జరిగింసూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఆర్ గిరిధర్ సార్ మాట్లాడుతూసిల్వర్ జూబ్లీ క్లబ్ లో ఉమ్మడి జిల్లా సాయి షటిల్ బ్యాట్ మెంటన్ పోటీలకు పాల్గొంటున్న క్రీడాకారులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు షటిల్ బ్యాట్ మెంటన్ గేమ్ అంటే నాకు కూడా చాలా ఇష్టం మనిషికి ముసలితనం లేదు మనిషికి శక్తి ఉన్నంతవరకు ఏ క్రీడల్లోనైనా పాల్గొనవచ్చు ఇప్పుడు ఉండే సమాజంలో యువకులు తప్పుదారి పట్టకుండా చదువుతోపాటు క్రీడల్లో కూడా పాల్గొనాలి యువత తప్పుదోవ పట్టకుండా తల్లిదండ్రులు క్రమశిక్షణలో పెట్టాలి పిల్లలు చిన్న తప్పు చేసిన ఆ భారం తల్లిదండ్రులపై పడుతుంది కాబట్టి తల్లిదండ్రులు పిల్లలపై మంచి మార్గంలో నడిచే విధంగా పిల్లలకు సూచనలు ఇవ్వాలి ఇప్పుడున్న సమాజంలో యువత తప్పుదోవ పట్టకుండా డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు క్రమశిక్షణతో పెంచాలని సూచించారు యువత చదువుతోపాటు అన్ని క్రీడల్లో పాల్గొని శక్తివంతంగా ఉండాలని సూచించారు ఇలాంటి షటిల్ బ్యాట్ మెంటల్ పోటీలు ఏర్పాటు చేసిన సిల్వర్ జూబ్లీ క్లబ్ సభ్యులందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వనపర్తి సిఐ కృష్ణ సిల్వర్ జూబ్లీ క్లబ్ జనరల్ సెక్రెటరీ ఎన్ కృష్ణారెడ్డి వైస్ ప్రెసిడెంట్ ఏ దామోదర్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ ఏ రమేష్ గేమ్స్ సెక్రటరీ ఎస్ మోహన్ రెడ్డి కోశాధికారి బి నరసింహ ఎంసీ మెంబర్ తిమ్మారెడ్డి ఎంసీ నెంబర్ కె లక్ష్మీ కాంత్ రెడ్డి జి జగదీశ్వర్ రెడ్డి ఎం శ్రీనివాసులు ఎస్ రవీందర్ సిల్వర్ జూబ్లీ క్లబ్ సభ్యులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# ఒక్కరోజే 20 శాతం పెరిగిన స్టాక్..



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం సెషన్లో తీవ్ర ఒడుదొడుకుల్లో ట్రేడవుతున్నాయి. లాభాల్లోనే ఉన్నప్పటికీ.. ఒక్కసారిగా పెరిగి మళ్లీ వెంటనే పడిపోతున్నాయి. సెన్సెక్స్ ప్రస్తుతం ఉదయం 11.30 గంటల సమయంలో. 250 పాయింట్లు, నిఫ్టీ 100 పాయింట్ల లాభంలో కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో కొన్ని స్టాక్స్ భారీగా దూసుకెళ్తున్నాయి. ఒక స్టాక్ %ు%3 ఫలితాల నేపథ్యంలో 20 శాతం అప్పర్ సర్క్యూట్ కొట్టింది.

హితాచి ఎనర్జీ ఇండియా లిమిటెడ్ స్టాక్ అదరగొడుతోంది. ఇన్వెస్టర్లకు కాసుల పంట పండిస్తోంది. 5 శాతం, 10 శాతం కాదు.. ఒక్కరోజే ఏకంగా 20 శాతం దూసుకెళ్లింది. అప్పర్ సర్క్యూట్లో లాకైంది. మళ్లీ మామూలుగా పెరగలేదు. 20 శాతం అంటే ఒక్కో షేరుపై %చీూజు% లో ఏకంగా రూ. 2046.25 పెరగడం విశేషం. కిందటి సెషన్లో రూ. 10,231.25 వద్ద ముగిసిన స్టాక్.. ఇవాళ ఆరంభంలోనే 10 శాతానికిపైగా లాభంతో రూ. 11,444 వద్ద ఓపెన్ అయింది. అక్కడితో ఆగకుండా మళ్లీ దూసుకెళ్లింది. ఈ క్రమంలోనే కిందటి సెషన్ క్లోజింగ్ నుంచి 20 శాతం పెరిగి చివరకు రూ. 12,277.50 వద్ద అప్పర్ సర్క్యూట్లో లాకైంది. కిందటి రోజు కూడా ఈ స్టాక్ పెరిగింది. 2 రోజుల వ్యవధిలోనే స్టాక్ ధర ఏకంగా 27 శాతానికిపైగా ఎగబాకింది. దీంతో ఇందులో పెట్టుబడులు పెట్టిన వారికి కాసుల వర్షం కురిసింది. భారీగా లాభాలు ఆర్జించారు.

2024-25 ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి ఈ కంపెనీ ఫలితాల్ని బుధవారం రోజు ప్రకటించింది. ఇక్కడ ఇది దలాల్ స్ట్రీట్ అంచనాల్ని అధిగమించి పెర్ఫామెన్స్ చేయడం విశేషం. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే కంపెనీ నికర లాభం క్యూ3లో 498 శాతం మేర పెరిగి రూ. 137.4 కోట్లుగా నమోదైంది. ఇదే సమయంలో కిందటి త్రైమాసికంతో (జులై-సెప్టెంబర్) పోలిస్తే 162.7 శాతం పెరిగింది. క్యూ2లో కంపెనీ లాభం రూ. 52.3 కోట్లుగా ఉంది. ఇక ఇదే సమయంలో కంపెనీ ఆదాయం 31 శాతం మేర పెరిగి రూ. 1672.4 కోట్లకు చేరుకుంది. మూడో త్రైమాసికంలో ఎబిటా రూ. 168.9 కోట్లుగా ఉంది. రికార్డు స్థాయిలో తొలిసారి ఒక త్రైమాసికంలో అత్యధిక విలువతో ఆర్డర్లను అందుకుంది. క్యూ3లో ఈ కంపెనీ ఆర్డర్స్ వాల్యూ రూ. 11,594.3 కోట్లుగా ఉంది. ఖవ్డా (గుజరాత్) నుంచి నాగ్‌పుర్ (మహారాష్ట్ర) వరకు ట్రాన్స్‌మిట్టింగ్ రెనివబుల్ ఎనర్జీ కోసం లార్జ్ హై వోల్టేజ్ డైరెక్ట్ కరెంట్ ఆర్డర్ విలువ పరంగా అతిపెద్దది కావడం ప్రధాన కారణం.

ఈ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 16,549.95 గా ఉండగా.. కనిష్ట ధర రూ. 5590 గా ఉంది. ఇక కంపెనీ మార్కెట్ విలువ రూ. 52.03 వేల కోట్లు. గత 5 రోజుల్లో చూస్తే ఈ స్టాక్ 4 శాతానికిపైగా పెరగ్గా.. నెల రోజుల్లో 14 శాతం పతనమైంది. 6 నెలల్లో 3 శాతం పుంజుకోగా.. ఇదే సమయంలో ఏడాది వ్యవధిలో 118 శాతం పుంజుకుంది. గత ఐదేళ్లలో ఇది 81 వేల శాతానికిపైగా పెరిగింది. బడ్జెట్‌కు ముందు దేశీయ స్టా మార్కెట్ సూచీలు గురువారం రోజు ఒడుదొడుకుల్లో ట్రేడవుతున్నాయి. వార్త రాసే సమయంలో సెన్సెక్స్ 250 పాయింట్ల లాభంతో 76,780 లెవెల్స్‌లో ఉంది. నిఫ్టీ 100 పాయింట్లు పుంజుకొని 23,260 లెవెల్స్‌లో కొనసాగుతోంది.



# ఒక్కరోజే 20 శాతం కుప్పకూలిన స్టాక్..

భారత స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం సెషన్లో లాభాల్లోనే ట్రేడవుతున్నాయి. సెన్సెక్స్ 400 పాయింట్లు, నిఫ్టీ 70 పాయింట్లకుపైగా పెరిగినప్పటికీ.. చాలా వరకు స్టాక్స్ నష్టాల్లోనే కొనసాగుతున్నాయి. ఈ క్రమం లోనే ఒక ప్రముఖ కంపెనీ స్టాక్ ఏకంగా 20 శాతం పడిపోయింది. దీంతో ఇందులో ఇన్వెస్ట్ చేసిన వారికి భారీగా నష్టాలు వస్తున్నాయని చెప్పొచ్చు.

గత కొద్ది సెషన్లుగా తీవ్ర ఒడుదొడుకుల్లో ట్రేడయిన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ఇవాళ (మంగళవారం) కోలుకున్నాయని చెప్పొచ్చు. ఎట్టకేలకు ఇవాళ లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఈ వార్త రాసే సమయంలో (ఉదయం 11 గంటలకు) బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 400 పాయింట్ల లాభంతో 75,760 మార్కు వద్ద కొనసాగుతోంది. ఇదే సమయంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ విషయానికి వస్తే.. 70 పాయింట్ల లాభంతో 22,900 మార్కు వద్ద ఉంది. స్టాక్ మార్కెట్లు కిందటి సెషన్‌తో పోలిస్తే కోలుకున్నప్పటికీ.. చాలా స్టాక్స్ ఇంకా భారీగా ఇన్వెస్టర్లకు నష్టాల్ని ఇస్తూనే ఉన్నాయి. వీటిల్లో కొన్ని స్టాక్స్.. ఒక్కరోజులో 5 శాతం, 10 శాతం, 20 శాతం ఇలా చాలా లోయర్ సర్క్యూట్లు కొట్టాయి.

ఇప్పుడు మనం ఒక్కరోజులోనే 20 శాతం పడిపోయిన స్టాక్ గురించి తెలుసుకుందాం. అదే కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ స్టాక్. కిందటి సెషన్లో ఇది రూ. 5268.05 వద్ద ముగియగా.. ఇవాళ భారీ నష్టాల్లోనే ప్రారంభమైంది. క్రమక్రమంగా పడుతూ వస్తూ.. ఇంట్రాడేలో ఏకంగా 20 శాతం నష్టంతో రూ. 4214.45 వద్ద కనిష్టాన్ని నమోదు చేసింది. ప్రస్తుతం 19.70 శాతం నష్టంతో (ఒక్కో షేరుపై రూ. 1038 తగ్గి) రూ. 4230 వద్ద ట్రేడవుతోంది. ఈ క్రమంలోనే ఈ స్టాక్‌లో ఇన్వెస్ట్ చేసిన వారిని తీవ్ర నష్టాలు వెంటాడుతున్నాయి. కిందటి రోజు కూడా ఈ స్టాక్ పడిపోగా.. 2 రోజుల వ్యవధిలోనే 25 శాతం వరకు పతనం కావడం గమనార్హం.

ఈ కంపెనీ తాజాగా అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికం ఫలితాల సందర్భంగా.. ఆదాయ వృద్ధి అంచనాల్ని తగ్గించడమే దెబ్బతీసింది. అంతకుముందు ఆదాయం రూ. 3 వేల కోట్లుగా అంచనా వేయగా.. ఇప్పుడు దానిని తగ్గించి రూ. 2800 కోట్లకు చేర్చింది. డిసెంబర్ క్వార్టర్‌లో ఈ కంపెనీ చాలా వరకు ఆర్డర్లను పూర్తి చేయలేకపోయిందని.. వీటి విలువ సుమారు రూ. 100 కోట్ల వరకు ఉంటుందని తెలిసింది. అది ఈ జనవరి-మార్చి త్రైమాసికంలో పూర్తి చేయొచ్చని భావిస్తోంది. ఈ క్రమంలోనే ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతినగా.. అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో స్టాక్ పతనం అవుతోంది.

మూడో త్రైమాసికంలో ఈ కంపెనీ నికర లాభం.. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే 47 శాతం పెరిగి రూ. 66.5 కోట్లుగా నమోదైంది. ఇక ఆదాయం కూడా 30 శాతం మేర పెరిగి రూ. 661.2 కోట్లుగా వచ్చింది. అంతకుముందు ఇది రూ. 509.3 కోట్లుగానే ఉండేది. లాభాదాయాలు పెరిగినప్పటికీ.. ఆదాయ వృద్ధి అంచనాలు తగ్గించడంతో పెద్ద దెబ్బ పడ్డట్లయింది. ఇక ఈ కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 27.17 వేల కోట్లుగా ఉంది. స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 7822 కాగా.. కనిష్ట ధర రూ. 2424గా ఉంది.

# ఒకేసారి చేతికి రూ. 5.80 కోట్లు.. నెలకు రూ. 10 వేల పొదుపుతో సాధ్యం..

మ్యూచువల్ ఫండ్స్‌లో అప్పుడప్పుడు అద్భుతాలు జరుగుతుంటాయి. ఇక్కడ కాంపౌండింగ్ ఎఫెక్ట్‌తో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ సాధించొచ్చని నిపుణులు చెబుతుంటారు. ఇంకొన్ని సార్లు మాత్రం ఊహించని రీతిలో భారీగా సంపాదించొచ్చు. ఇప్పుడు ఒక స్కీమ్ అదే విధంగా మ్యాజిక్ చేసింది. రూ. 10 వేల సిప్‌ను కొన్నేళ్లలోనే ఏకంగా కోట్లుగా మలిచింది.

దిగ్గజ మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో ఒకటైన కెనరా రాబెకో ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్ స్కీమ్ 32 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇది ఓపెన్ ఎండెడ్ హైబ్రిడ్ స్కీమ్ అని చెప్పొచ్చు. ఇది ఎక్కువగా ఈక్విటీ అండ్ ఈక్విటీ రిలేటెడ్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంది. ఈక్విటీ, డెట్ ఇన్వెస్ట్‌మెంట్లను బ్యాలెన్స్ చేసుకుంటూ పెట్టుబడులు పెడితే.. దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ అందుకునే విధంగా ఈ ఫండ్ తీసుకొచ్చింది. ఈ కారణంతోనే ఇన్వెస్టర్లకు కచ్చితత్వంతో కూడిన లాభాలు అందించడమే లక్ష్యంగా, ఈక్విటీ, డెట్ ఇలా వైవిధ్యతతో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని.. తద్వారా రిస్క్ తక్కువగా ఉంటుందని తాజాగా ఫండ్.. ప్రెస్ రిలీజ్‌లో వివరాల్ని వెల్లడించింది.

కెనరా రాబెకో ఈక్విటీ హైబ్రిడ్ ఫండ్ అనేది అగ్రెసివ్ హైబ్రిడ్ ఫండ్. ఈక్విటీల్లో పెట్టుబడుల ద్వారా లాంగ్ రన్‌లో మంచి రాబడి అందించేందుకు ఉద్దేశించింది. 1993, ఫిబ్రవరి 1న ఈ స్కీమ్ లాంఛ్ అయింది. ఇక్కడ పథకానికి కొలమానంగా ఉంది. ఈ ఫండ్ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ అంటే నికర ఆస్తుల విలువ 2024, డిసెంబర్ 31 వరకు చూస్తే రూ. 10,747.36 కోట్లుగా ఉంది.

ఇక రిటర్న్స్ విషయానికి వస్తే ఈ ఫండ్ గత ఏడాది, మూడేళ్లు, ఐదేళ్ల వ్యవధిలో చూసినట్లయితే సగటున వరుసగా 15.23 శాతం, 11.91 శాతం, 15.53 శాతం చొప్పున ప్రతిఫలం వచ్చింది. ఇదే సమయంలో ఇక్కడ బెంచ్‌మార్క్ క్రిసిల్ హైబ్రిడ్ 35o65- అగ్రెసివ్ ఇండెక్స్ రిటర్న్స్ వరుసగా 12.69, 11.85, 14.59 శాతంగా ఉంది.



స్కీమ్ లాంఛింగ్ నుంచి చూస్తే ఈ కెనరా రాబెకో ఫండ్ సగటున 11.74 శాతం మేర రిటర్న్స్ అందించింది. అంటే పథకం ప్రారంభించిన సమయంలో ఇందులో ఎవరైనా ఇన్వెస్టర్ రూ .10 వేలు ఇన్వెస్ట్ చేసినట్లయితే ఇప్పుడు అది రూ. 3.46 లక్షలకు చేరేది. అదే సమయంలో ప్రారంభం నుంచి ప్రతి నెలా రూ. 10 వేల చొప్పున సిప్ విధానంలో పెట్టుబడి పెట్టినట్లయితే మొత్తం పెట్టుబడి 2024, డిసెంబర్ 31 వరకు రూ. 38.30 లక్షలు కాగా.. ఇది 13.90 శాతం సగటు రాబడి కింద ఏకంగా రూ. 5.80 కోట్లకు చేరేది. అంటే 10 వేల చొప్పున సిప్ చేస్తే.. కోట్లల్లో రాబడి వచ్చిందన్నమాట. 1993లో ప్రారంభిస్తే అంటే 32 ఏళ్లలో ఇలా జరిగింది. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులతో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ వస్తాయనడానికి ఇదే సాక్ష్యం. ఓపిక ఉంటేనే మంచి ఫలితాలు అందుకోవచ్చు. ఈ స్కీమ్ ఈక్విటీ పోర్షన్ మేనేజర్లుగా శ్రీదత్తా భండ్వాల్దర్, ఎన్నెట్టే ఫెర్నాండెస్ ఉండగా.. డెట్ పోర్షన్‌కు సంబంధించి అవ్నిశ్ జైన్ ఉన్నారు.

# ఈ పేమెంట్స్ చేయలేరు..

ఇకపై ట్రాన్సాక్షన్ ఐడీలో స్పెషల్ క్యారెక్టర్స్ ఉంటే ఆ యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీలను యూపీఐ సెంట్రల్ సిస్టమ్ అనుమతించదని స్పష్టం చేసింది ఎన్‌పీసీఐ. 2025, ఫిబ్రవరి 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందని వివరించింది.

ఈ విషయం దృష్టిలో పెట్టుకోవాలని తాజాగా.. యూపీఐ వ్యవస్థలో భాగస్వామ్యం అయిన అన్ని డిజిటల్ పేమెంట్స్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీలకు తెలిపింది. ఇకపై కేవలం అల్ఫాన్యూమరిక్ ట్రాన్సాక్షన్ ఐడీలను మాత్రమే తాము అనుమతిస్తామని.. అదే సమయంలో స్పెషల్ క్యారెక్టర్స్ కలిగి ఉంటే ఆ ట్రాన్సాక్షన్స్ డిక్లైన్ (తిరస్కరణ) అవుతాయని వెల్లడించింది. యూపీఐ పేమెంట్స్ చేసేందుకు ప్రస్తుతం ఎక్కువగా ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వాడుతున్నప్పటికీ.. ఇంకా చాలానే యాప్స్ ఉంటాయి. క్రెడ్, ఫ్రీఛార్జ్, నవీ, వన్‌కార్డ్, బజాజ్ ఫిన్‌సర్వ్, ధని, బిగ్‌క్యాష్ వీటితో పాటుగా పలు బ్యాంకులు ప్రత్యేకంగా పేమెంట్ యాప్స్ తీసుకొచ్చాయి. వీటన్నింటిలోనూ ఇదే రూల్ వర్తిస్తుంది. ఇదే సమయంలో కొద్ది మంది మినహా దాదాపు అందరు భాగస్వాములు కొత్త నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేసినట్లు పేర్కొంది. ఈ మార్పుతో యూపీఐ యూజర్లకు భద్రత పెరుగుతుందని.. వ్యవస్థ మరింత మెరుగ్గా తయారవుతుందని తెలిపింది. యూపీఐ ట్రాన్సాక్షన్స్ విలువ ప్రతి నెలా పెరుగుతూ పోతున్న సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబర్ నెలలో యూపీఐ ట్రాన్సాక్షన్స్ సంఖ్య ఏకంగా 16.73 బిలియన్లకు చేరుకుంది. దానికి ముందటి నెల కంటే ఇది 8 శాతం ఎక్కువ. విలువ పరంగా రూ. 23.25 లక్షల కోట్లకుపైనే ఉంటుంది.

# భర్త కిడ్నీని రూ.10 లక్షలకు అమ్మేసి..
# డబ్బు తీసుకుని ప్రియుడితో పారిపోయిన భార్య

భార్యాభర్తలు అంటే పెళ్లి అయిన క్షణం నుంచి ప్రాణం పోయే వరకు కలిసి ఉండే బంధం. కానీ కొందరు చేస్తున్న పనులు.. ఆ బంధానికే కళంకం తెచ్చేలా ఉంటున్నాయి. భర్త కిడ్నీని అమ్మేసిన ఓ భార్య.. వచ్చిన డబ్బుతో తన ప్రియుడితో కలిసి పారిపోయిన సంఘటన ఇప్పుడు తీవ్ర విమర్శలకు కారణం అవుతోంది. కుమార్తె పై చదువుల కోసం కిడ్నీ అమ్మేద్దామని భర్తను నమ్మించిన భార్య.. రూ.10 లక్షలకు విక్రయించింది. వచ్చిన డబ్బును తీసుకుని.. తన లవర్‌తో వెళ్లిపోయింది. వారిద్దరినీ దొరకబట్టినా.. ఆమె మనసు కరగలేదు.

భర్త కిడ్నీని రూ.10 లక్షలకు అమ్మేసి.. డబ్బు తీసుకుని ప్రియుడితో పారిపోయిన భార్య

పశ్చిమ బెంగాల్‌లోని హౌరాలో సమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన ఒకటి చోటు చేసుకుంది. తాళి కట్టిన భర్త ప్రాణాలనే ఫణంగా పెట్టిన ఓ భార్య.. అతడి కిడ్నీని విక్రయించి.. వచ్చిన డబ్బుతో లవర్‌తో వెళ్లిపోయింది.

భర్తను బలవంతపెట్టి కిడ్నీని అమ్మేలా ఒత్తిడి తీసుకువచ్చిన ఆ భార్య.. వచ్చిన డబ్బుతో తన కుమార్తెను మంచి చదువులు చదివించుకుందామని చెప్పింది. అయితే తన భార్య చెప్పిన విషయాలన్నీ గుడ్డిగా నమ్మిన ఆ అమాయక భర్త.. కిడ్నీని ఇచ్చేశాడు. ఆ కిడ్నీ అమ్మగా.. రూ.10 లక్షలు వచ్చాయి. ఆ డబ్బు తీసుకువచ్చిన తర్వాత రాత్రి ఎవరికీ తెలియకుండా ఆ రూ.10 లక్షలు తీసుకుని.. ప్రియుడితో కలిసి పారిపోయింది. అయితే అసలు విషయం బయటపడిన తర్వాత ఆ భర్త.. వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వారికి 10 ఏళ్ల కుమార్తె ఉంది. ఇక భార్య, ఆమె లవర్ ఆచూకీ తెలిసి అక్కడికి వెళ్లగా.. వారి ముందే గడియపెట్టేసుకుని వెళ్లగొట్టింది.

హౌరా జిల్లాలోని సంక్రైల్‌లో జరిగిన ఈ ఘటన తీవ్ర దుమారం రేపుతోంది. బాధితుడికి 10 ఏళ్ల కుమార్తె ఉండగా.. అతడు సంపాదించే ఆదాయం ఆమె చదువుకు అయ్యే ఖర్చులకు సరిపోలేదు. దీంతో అతడి కిడ్నీ అమ్మేస్తే.. కుమార్తె చదువుతోపాటు కుటుంబ ఆర్థిక సమస్యలు కూడా తీరుతాయని భార్య నమ్మించింది. కుమార్తె భవిష్యత్ నాశనం అయితే అందుకు బాధ్యత అతడిదే అని ఆ భార్య నిత్యం ఘర్షణ పడుతూనే ఉండేది.

అయితే ఆమె అంత ఒత్తిడి ఎందుకు చేస్తుందో ఆ భర్త కనిపెట్టలేకపోయాడు. చివరికి తన కూతురి భవిష్యత్తును ఆలోచించి కిడ్నీ అమ్మేసేందుకు అంగీకరించాడు. దీంతో నెలరోజుల పాటు కిడ్నీని అమ్మేందుకు భార్యాభర్తలు వెతికారు.

చివరికి ఆ భర్త కిడ్నీ.. రూ. 10 లక్షలకు అమ్ముడుపోయింది. ఇద్దరూ కలిసి కిడ్నీ కొనే వ్యక్తి వద్దకు వెళ్లి డబ్బు తీసుకుని వచ్చారు. ఆ డబ్బును తన వద్దే పెట్టుకున్న భార్య.. ఉదయాన్నే బ్యాంకులో డిపాజిట్ చేద్దామని నమ్మించింది. కానీ అదేరోజు రాత్రి.. ఇంటి నుంచి ఆమె పారిపోయింది. కొన్ని రోజుల తర్వాత శుక్రవారం తన భార్య బరాక్‌పూర్‌లోని సుభాష్ కాలనీలో రవిదాస్ అనే వ్యక్తితో నివసిస్తున్నట్లు భర్తకు తెలిసింది. ఈ క్రమంలోనే తన కుమార్తెతో కలిసి అక్కడికి చేరుకున్న భర్తను చూసిన ఆ భార్య షాక్ అయింది.

వారిని చూసి ఇంట్లోకి వెళ్లి తలుపు గడియపెట్టుకుంది. డబ్బులు ఇవ్వను.. ఏం చేసుకుంటావో చేసుకో అని బెదిరించింది. అంతేకాకుండా విడాకులు పంపిస్తానని బ్లాక్ మెయిల్ చేసింది. కనీసం తన 10 ఏళ్ల కుమార్తెను చూసి కూడా ఆమెపై జాలి చూపించలేకపోయింది. దీంతో తన భార్య, ఆమెతో కలిసి ఉంటున్న పెయింటర్ రవిదాస్‌పై పోలీసులు కేసు నమోదు చేశాడు.



# అయోధ్య సమీపంలో దళిత యువతి హత్యాచారంపై ఎంపీ కన్నీరు


దళిత యువతిని దారుణంగా అత్యాచారం చేసి.. హత్య చేసిన ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ఎంపీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దళిత యువతిపై హత్యాచారం ఘటన నేపథ్యంలో సీతారాములు ఎక్కడ ఉన్నారని.. మీరు ఎక్కడ ఉన్నారంటూ మీడియా సమావేశంలోనే కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇక ఈ ఘటనలో దళిత యువతి కుటుంబానికి న్యాయం జరగకపోతే.. తాను ఎంపీ పదవికి రాజీనామా చేస్తారని తెలిపారు.

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఫైజాబాద్ నుంచి సమాజ్‌వాదీ పార్టీ తరఫున ఎంపీగా ఎన్నికైన అవధేష్ ప్రసాద్ మీడియా సమావేశంలోనే కన్నీరు పెట్టుకున్నారు. 22 ఏళ్ల దళిత యువతిపై గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారం చేసి.. దారుణంగా చంపిన ఘటనపై ఆయన తీవ్ర భావోద్వేగం అయ్యారు. ఆ యువతి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆమెకు న్యాయం జరగకపోతే ఎంపీ పదవీకి రాజీనామా చేస్తానని మీడియా సమావేశంలోనే పేర్కొన్నారు. ఇక అవధేష్ ప్రసాద్ మీడియా సమావేశంలోనే ఏడ్చిన వీడియోలు వైరల్ అవుతున్నాయి.

అయోధ్య జిల్లాలో జరిగిన ఈ ఘటన నేపథ్యంలో ఆడ పిల్లలను కాపాడుకోవడంలో మనం విఫలం అవుతున్నామని ఈ సందర్భంగా అవధేష్ ప్రసాద్ వెల్లడించారు. ఈ క్రమంలోనే "మర్యాద పురుషోత్తమ రామ, సీతా మాత మీరు ఎక్కడ ఉన్నారు..?" అంటూ మీడియా ముందే రోదించారు. అయోధ్యలోని మిల్కిపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరగడానికి కొన్ని రోజుల ముందు ఈ ఘటన చోటు చేసుకోవడం తీవ్ర దుమారం రేపుతోంది. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. లోక్‌సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందు ఈ అంశాన్ని లేవనెత్తుతానని అవధేష్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ ఘటనలో న్యాయం జరగకపోతే తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని పేర్కొన్నారు. ఇటీవల అయోధ్య జిల్లాలోని ఒక కాలువలో 22 ఏళ్ల యువతి మృతదేహం కనిపించింది. గురువారం రాత్రి ఒక మతపరమైన కార్యక్రమానికి వెళ్లిన ఆ యువతి ఇంటికి తిరిగి రాలేదని బాధితురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ తమ ఫిర్యాదును పోలీసులు పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ఆ తర్వాత కాలువలో దొరికిన మృతదేహం దుస్తులు లేకుండా, శరీరంపై గాయాలు కనిపించాయని గుర్తించారు. ఆమెను తాళ్లతో కట్టేశారని ఆమె కుటుంబ సభ్యులు

> అయోధ్య జిల్లాలోని కాలువలో 22 ఏళ్ల యువతి మృతదేహం కనిపించింది. గురువారం రాత్రి ఒక మతపరమైన కార్యక్రమానికి వెళ్లిన ఆ యువతి ఇంటికి తిరిగి రాలేదని బాధితురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఫిర్యాదును పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు. ఆ తర్వాత కాలువలో దొరికిన మృతదేహం దుస్తులు లేకుండా, శరీరంపై గాయాలు కనిపించాయని గుర్తించారు.

ఆరోపించారు. ఆ యువతిపై అత్యాచారం, హత్య జరిగిందని నిర్ధారించారు. మిల్కీపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గతంలో గెలిచిన అవధేష్ ప్రసాద్.. గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఫైజాబాద్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసి గెలిచారు. అనంతరం మిల్కిపూర్ ఎమ్మెల్యే పదవికి అవధేష్ ప్రసాద్ రాజీనామా చేశారు. ఈనెల 5వ తేదీన మిల్కీపూర్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరగనున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రసిద్ధ అయోధ్య రామమందిరం నిర్మించిన తర్వాత కూడా ఫైజాబాద్ నియోజకవర్గంలో బీజేపీ ఓటమిపాలైంది.



# మరోసారి అంబానీ కుటుంబం గొప్పమనసు..

దేశంలో అనేక సేవా కార్యక్రమాలు, దాతృత్వ సేవలు అందిస్తున్న రిలయన్స్ ఫౌండేషన్.. ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలోనూ సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ క్రమంలోనే మహా కుంభమేళాకు వచ్చే లక్షల మంది భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తోంది. ఇందుకోసం రిలయన్స్ సంస్థకు చెందిన వాలంటీర్లు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. "వి కేర్" ఫిలాసఫీ కింద రిలయన్స్ సంస్థ ఈ కార్యక్రమాలు మొదలుపెట్టింది. ఇలాంటి ఆధ్యాత్మిక సమ్మేళనానికి వచ్చే భక్తులకు సేవ చేస్తే దేవుడి అనుగ్రహం లభిస్తుందని విశ్వసిస్తారు.

మహా కుంభమేళాకు వచ్చే లక్షలాది భక్తుల కోసం రిలయన్స్ సంస్థ సేవా కార్యక్రమాలు చేపట్టింది. భక్తుల కోసం ఆహారం, వాహనాలు, విశ్రాంతి ప్రాంతాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. అంతేకాకుండా కుంభమేళాకు వచ్చే భక్తుల కోసం ఆహారం అందిస్తోంది. కుంభమేళాలో భక్తులు తప్పిపోకుండా ఏర్పాట్లు చేసింది. ఇక వైద్య సేవలను కూడా నిర్వహిస్తోంది. సెల్ సిగ్నల్స్‌లో అంతరాయం లేకుండా రిలయన్స్ సంస్థ అన్ని చర్యలు చేపట్టింది.

మహా కుంభమేళాకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం భోజనం, వాహనాలు, రెస్ట్ తీసుకోవడానికి గుడారాలను రిలయన్స్ సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చింది. మహా కుంభమేళాకు వచ్చే యాత్రికులకు తమ సేవలు ఉంటాయని.. రిలయన్స్ సంస్థ డైరెక్టర్ అనంత్ అంబానీ పేర్కొన్నారు. మహా కుంభమేళా అనేది జీవిత కాల అవకాశం అని.. ఇక్కడికి వచ్చే లక్షలాది మంది భక్తుల ఆరోగ్యం, సంక్షేమం, రక్షణకు సహాయపడే అవకాశం తమకు లభించిందని అనంత్ అంబానీ వెల్లడించారు. ఇప్పటికే అన్నసేవ పేరుతో రిలయన్స్ కుంభమేళాలో భక్తులకు ఆహారం అందిస్తోంది.

ఇవే కాకుండా భక్తుల ఆరోగ్యం కోసం కూడా రిలయన్స్ సంస్థ పలు సేవలు చేస్తోంది. వైద్యసేవల కింద ఓపీడీ, డెంటల్ సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. మహిళలకు ప్రత్యేకంగా అవసరమైన చికిత్సలను సిద్ధంగా ఉంచింది. అంతేకాకుండా ప్రయాగ్‌రాజ్ నుంచి త్రివేణి సంగమం వద్దకు భక్తులు చేరుకునేందుకు వీలుగా వాహనాలను కూడా నడిపిస్తోంది. మరోవైపు.. ప్రయాగ్‌రాజ్ జిల్లా యంత్రాంగంతో కలిసి మరిన్ని కార్యక్రమాలు చేపడుతోంది. త్రివేణి సంగమంలో ఎమర్జెన్సీ సమయంలో ఉపయోగించేందుకు లైఫ్ జాకెట్లు, బోట్లకు అవసరమైన ఏర్పాట్లను కూడా రిలయన్స్ చేసింది. కంపా ఆశ్రమ్స్ పేరిట రిలయన్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ రెస్ట్ జోన్లను మహా కుంభమేళాలో నిర్వహిస్తోంది. మరోవైపు.. మహా కుంభమేళాకు వచ్చిన భక్తులు తప్పిపోకుండా ఉండేందుకు ఎటు వైపు వెళ్తే ఏ మార్గం వస్తుందో తెలిపేలా బోర్డులను ఏర్పాటు చేసింది.

ఇక సెల్‌ఫోన్ సిగ్నల్స్‌లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా బీటీఎస్‌లు, ట్రాన్స్‌పోర్ట్ టవర్లను కూడా రిలయన్స్ ఏర్పాటు చేసింది. కీలకమైన ప్రాంతాల్లో కొత్త ఆప్టికల్ ఫైబర్ లైన్లను కూడా వేసింది. మహా కుంభమేళాలో విధులు నిర్వహించే పోలీసులకు నీటి సౌకర్యాలు, వాచ్ టవర్లు, బారికేడ్లను సమకూర్చింది. ఈ మొత్తం సేవలను భక్తుల వరకు చేర్చేందుకు ద్వారకలోని శారదా పీఠం, శంకరాచార్య ఉత్సవ్ సేవాలయా ఫౌండేషన్, నిరంజని అఖాడా, ప్రభు ప్రేమ్ సంగ్ ఛారిటబుల్ ట్రస్ట్, పరమార్థ్ నికేతన్ ఆశ్రమంతో కలిసి రిలయన్స్ సంస్థలు పనిచేస్తోంది.

# కోపాన్ని తగ్గించుకోవాలంటే ఇవి పాటించాల్సిందే..




కొంతమందికి ఊరికే కోపం వస్తుంది. కోపం వచ్చిన సమయంలో విచక్షణ కోల్పోతారు. అలాంటప్పుడు ఏం చేస్తామో ఏం తెలియదు. చాలా నష్టపోతారు. అలా కాకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి. వీటి వల్ల చాలా హెల్ప్ అవుతుంది. ఒత్తిడిగా ఉన్నప్పుడు చాలా మందికి నెగెటీవ్ థాట్స్ వస్తుంటాయి. వాటిని వీలైనంతగా అవాయిడ్ చేయాలి. దీని వల్ల కోపం తగ్గుతుంది. మనస్సులో .. మీ మనస్సుని కంట్రోల్ చేయాలి. ఏవేవో ఆలోచనల కారణంగానే చాలా మందికి కోపం వస్తుంటుంది. అలాంటి ఆలోచనలు రాకుండా మనసుని కంట్రోల్ చేసే ప్రయత్నం చేయాలి. మ్యూజిక్.. మీ మనసుకి సంతోషాన్ని కలిగించే సంగీతాన్ని వినడం మంచిది. దీని వల్ల చాలా రిలాక్స్‌గా ఉంటుంది. కాబట్టి, కోపంగా ఉన్నా, మనసు బాలేకున్నా చక్కని సంగీతం వినండి. మంచి వాతావరణం.. ఒత్తిడి, కోపాన్ని తగ్గించడంలో మరో బెస్ట్ ఆప్షన్ పచ్చని ప్రకృతి. పచ్చని ప్రకృతిలో కాసేపు గడపడం వల్ల మనసు చాలా ప్రశాంతంగా ఉంటుంది. కోపం, ఒత్తిడి తగ్గుతుంది. ప్రతి ఒక్కరికి కూడా ఇష్టమైన కొంత మంది వ్యక్తులు ఉంటారు. మీ మనసు బాలేనప్పుడు వారితో టైమ్ స్పెండ్ చేయండి. వారితో మీ ఆలోచనలని పంచుకోండి. దీని వల్ల మనశ్శాంతిని అందించేందుకు హెల్ప్ చేస్తుంది. నిద్ర.. నిద్ర సరిగ్గా పోకపోవడం వల్ల కూడా ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి, హ్యాపీగా నిద్రపోండి. దీని వల్ల మనసు ప్రశాంతత అందుతుంది. రోజుకి కనీసం 8 గంటలు నిద్రపోవడానికి ప్రయత్నించండి. వర్కౌట్.. మీ మానసిక స్థితిని మెరుగ్గా చేయడం వల్ల ఎక్సర్‌సైజ్ బాగా హెల్ప్ చేస్తుంది. దీని వల్ల మన సమస్యలు చాలా వరకూ దూరమవుతాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వర్కౌట్ చేయండి. యోగా.. మనస్సుని ప్రశాంతంగా చేయడంలో యోగా కీ రోల్ పోషిస్తుంది. కాబట్టి, యోగాని కూడా ఫాలో అవ్వండి. వీటన్నింటి వల్ల చాలా వరకూ మీరు కోపాన్ని తగ్గించుకోవచ్చు.



# ఈ ఆయిల్ రాస్తే మొటిమలు తగ్గి...


చర్మ సంరక్షణలో అవకాడో ఆయిల్ కూడా చాలా ముఖ్యమైనది. అందుకే ఈ ఆయిల్‌ని ఎన్నో క్రీమ్స్, మాయిశ్చరైజర్స్, సన్‌స్క్రీన్స్‌లో వాడతారు. ఈ ఆయిల్‌లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్స్ ఈ, ఎ, ఢి, లెసిథిన్‌లు ఉంటాయి. ఇవన్నీ కూడా చర్మంతో పాటు జుట్టుకి కూడా మంచిది. దీనిని వాడడం వల్ల పొడి చర్మం ఉన్నవారికి మరీ మంచిది.
హైడ్రేషన్.. విటమిన్ ఇ కాకుండా, ఇందులో పొటాషియం, లెసిథిన్ వంటి ఇతర పోషకాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా చర్మానికి పోషణ, తేమని అందిస్తాయి. ఇది చర్మ బయటి పొరలో పోషకాలను గ్రహించడంలో సాయపడుతుంది. కొత్త చర్మం ఏర్పడేందుకు సాయపడుతుంది. దీనిని రాయడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ఈ ఆయిల్ వాడడం వల్ల మొటిమలు తగ్గుతాయి. అవకాడో ఆయిల్ ముఖానికి రాసి గోరువెచ్చని నీటితో క్లీన్ చేస్తే చర్మం తేమగా, జిడ్డుగా ఉండదు. కాబట్టి, మొటిమలు తగ్గిపోతాయి. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉన్నాయి. ఇది మొటిమలతో సంబంధం ఉన్న ఎరుపు, వాపుని తగ్గించడంలో సాయపడుతుంది.
గోళ్ళ ఆరోగ్యానికి.. అదే విధంగా ఈ ఆయిల్ రాయడం వల్ల గోళ్ళ చుట్టూ ఉన్న చర్మాన్ని మృదువుగా చేసి గోర్లు విరగకుండా చేస్తాయి. దీనిని అప్లై చేయడం వల్ల గోర్లు పెళుసుగా మారవు. అందుకోసం దీనిని గోర్లతో మసాజ్ చేయలి.
ఎండనుంచి రక్షణగా.. ఈ ఆయిల్‌లో యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు సన్‌బర్న్ లక్షణాలను తగ్గిస్తాయి. 2011 అధ్యయనం ప్రకారం నూనెలోని విటమిన్ ఇ, బీటా కెరోటిన్, విటమిన్ డి, ప్రోటీన్, లెసిథిన్, కొవ్వు ఆమ్లాలు చర్మాన్ని నయం చేయడంలో సాయపడతాయి. కొన్ని అధ్యయనాల కారణంగా హానికరమైన యూవీ కిరణాల నుండి చర్మాన్ని కాపాడతాయి. ఈ ఆయిల్‌లో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్ పుష్కలంగా ఉన్నాయి. వీటి వల్ల తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యల్ని తగ్గించేందుకు హెల్ప్ చేస్తాయి. అయితే, ఈ ఆయిల్ రాసే ముందు ప్యాచ్ టెస్ట్ చేయాలి. యాంటీ ఏజింగ్.. ఇందులో హెల్దీ ఫ్యాట్స్ చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి. దీనిని రాయడం వల్ల వృద్ధాప్య సంకేతాలు తగ్గి చర్మం మెరుగ్గా కనిపిస్తుంది. అయితే, దీనికి మరిన్ని పరిశోధనలు అవసరం. దీనిని ముఖానికి ఫేస్‌ప్యాక్‌లా రాయొచ్చు. లోషన్స్, క్రీమ్స్, జెల్స్‌లో కలిపి రాయొచ్చు. స్నానం చేసే ముందు మసాజ్ చేయొచ్చు. అవకాడో గుజ్జు తీసుకుని కూడా మీరు మసాజ్ చేయొచ్చు. రాత్రి పడుకునేటప్పుడు రాస్తే మంచిది. దీని వల్ల చర్మం పొడిబారకుండా మెరుస్తూ కనిపిస్తుంది. అయితే, వాడే ముందు ప్యాచ్ టెస్ట్ చేయడం మంచిది.



# గులాబీ రంగులోకి మార్చే చిట్కాలు..!




మన అందమైన ముఖంలో.. కళ్ల తర్వత ఆకర్షణీయంగా కనిపించేవి పెదాలు. అందమైన, మృదువైన, లేత గులాబీ రంగులో మెరవాలని అందరికీ ఉంటుంది. శరీరంలో వచ్చిన మార్పులను, వాతావరణంలోని మార్పులను పెదవులు ఇట్టే ప్రతిబింబిస్తాయి. శరీర చర్మం కన్నా అధరాలు మరింత సున్నితం. ఇక్కడ మెలనిన్ ఉత్పత్తి అధికమైనప్పుడు, డీహైడ్రేషన్, అలాగే ఎండ, దుమ్మూ, ధూళికి పెదవులు తీవ్రంగా ప్రభావితమవుతాయం టున్నారు నిపుణులు. పెదవుల సంరక్షణను నిర్లక్ష్యం చేస్తే.. నల్లగా, నిర్జీవంగా మారతాయి. నల్లగా మారిన పెదవులను.. తిరిగి గులాబీ రంగులలోకి తీసుకురావడానికి కొన్ని చిట్కాలు సహాయపడతాయి.
నిమ్మరసం, తేనెతో.. మీ పెదవులను తిరిగి మెరిపించడానికి.. తేనె, నిమ్మరసం సహాయపడతాయి. తేనె, నిమ్మరసాన్ని సమభాగాలుగా తీసుకుని మిక్స్ చేయండి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని పెదవులకు అప్లై చేయండి. నిమ్మరసం డార్క్ స్పాట్‌లను తేలికపరచడానికి సహాయపడుతుంది, తేనె చర్మాన్ని తేమగా, మృదువుగా మారుస్తుంది. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే.. గులాబీ రంగులో మెరిసే అదరాలు మీ సొంతం.
కీరా..కీరాను సన్న ముక్కలుగా కట్ చేసి.. మీ పెదవులపై సుమారు 10-15 నిమిషాలు ఉంచండి. కీరాలో నేచురల్ బ్లీచింగ్ గుణాలు ఉంటాయి. ఇది పెదవులపై పిగ్మెంటేషన్ తొలగించడానికి సహాయపడుతుంది.
గులాబీ రేకుల పేస్ట్.. ఫ్రెష్ గులాబీ రేకులను పేస్ట్ చేసి.. మీ పెదాలకు అప్లై చేయండి. దీన్ని 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. గులాబీ రేకుల్లో సహజ సమ్మేళనాలు ఉన్నాయి, ఇవి పిగ్మెంటేషన్‌ను తొలగిస్తాయి.
ఆలివ్ ఆయిల్, షుగర్ స్క్రబ్ ఈ స్క్రబ్ తాయారు చేయడానికి.. కొంచెం చక్కెరలో ఆలివ్ ఆయిల్ నూనెను మిక్స్ చేయండి. ఈ మిశ్రమంతో మీ పెదవులను సున్నితంగా స్క్రబ్ చేయండి. ఆ తర్వాత పెదవులు శుభ్రం చేసుకోండి. ఇది డెడ్ స్కిన్ సెల్స్ ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. మీ పెదవులను మృదువుగా చేస్తుంది, లేత గులాబీ రంగు అందిస్తుంది.
కలబందతో.. ఆరోగ్యం.. అందం.. రెండింటినీ కాపాడటంలో కీలకపాత్ర పోషించే కలబంద పెదవుల అందాన్ని రెట్టింపు చేయడంలోనూ కీలకపాత్ర పోషిస్తుంది. కొద్దిగా కలబంద గుజ్జు తీసుకొని పెదవులకు అప్లై చేసి కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తూ ఉంటే పెదవులకు తగినంత తేమ అంది పొడిబారకుండా ఉంటాయి. పెదవులపై నలుపు కూడా తొలగుతుంది. తేనెతో.. రోజూ రాత్రి నిద్రపోయే ముందు పెదవులకు కొద్దిగా తేనె రాసుకోవాలి. మరుసటి రోజు ఉదయం చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల పొడిబారి నల్లగా మారిన పెదవులు తిరిగి మృదువుగా మారతాయి, దీనితో పాటు గులాబీ రంగుతో మరింత అందంగా కనిపిస్తాయి.

# ఆకలి వేయట్లేదా.. మీ లివర్ ?

లివర్ మన శరీరంలో అతిపెద్ద అవయవం, అంతేకాదు కీలకమైనది కూడా. లివర్ మన శరీరంలో 500 పైగా పనులు నిర్వహిస్తుంది. ఇది మన శరీరం నుంచి విషాన్ని, హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని లివర్ ఫిల్టర్ చేస్తుంది. ఆహారం జీర్ణం చేయడానికి లివర్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఫ్యాటీ యాసిడ్స్ జీర్ణం కావటానికి సహాయపడుతుంది. ఆహారం జీర్ణం అయిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రోటీన్, కొలస్ట్రాల్‌ను తిరిగి శరీరానికి అందిస్తుంది. లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా అవసరం. అయితే చాలా మంది దీని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. దీని ఆరోగ్యాన్ని పట్టించుకోకపోతే.. తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుంది. లివర్ పనితీరు మందగిస్తే.. మొదట్లోనే కొన్ని సంకేతాలు చూపిస్తాయి. వీటిని ప్రాథమిక దశలోనే గుర్తించి.. చికిత్స తీసుకోవడం మంచిది.
ఆకలి మందగిస్తుంది.. మీ లివర్ పనితీరు మందగిస్తే.. ఆకలి తగ్గుతుంది. తినే విధానంలో మార్పులొస్తాయ్, ఇష్టమైన ఆహారాలపైనా విరక్తి పుడుతుంది. జీవక్రియ, జీర్ణక్రియలో లివర్ కీలకపాత్ర పోషిస్తుంది. లివర్ ఆరోగ్యం సరిగ్గా లేకపోతే.. ఆహారం తినాలనే కోరిక తగ్గుతుంది. మీకూ ఈ లక్షణం ఉంటే.. వైద్య నిపుణులను సంప్రదించడం మేలు.
వాంతులు.. లివర్ సమస్యలు ఉంటే.. వాంతులు, కళ్లు తిరగడం, కండరాల నొప్పి వంటి సమస్యలు ఎదురవుతాయి. కాలేయం శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. లివర్ సరిగ్గా పనిచేయకపోతే.. రక్తప్రవాహంలో విషపదార్థాలు పేరుకుపోతాయ్. దీంతో వికారం, వాంతులు వంటి లక్షణాలు ఉంటాయి.
చర్మంపై బొబ్బలు, మచ్చలు.. పోర్ఫిరియా కుటానియా టార్డా అనే సమస్య ఉంటే.. సూర్యరశ్మికి గురైనప్పుడు చర్మంపై బొబ్బలు వస్తాయ్. కొన్ని ప్రోటీన్లు (పోర్ఫిరిన్లు) మీ లివర్ ఏర్పడి.. రక్తం, చర్మంలోకి వెళ్లడం వల్ల ఇది సంభవిస్తుంది. ఈ ప్రోటీన్లు మీ చర్మాన్ని చాలా సున్నితంగా చేస్తాయి, ప్రత్యేకించి మీరు ఎండలో ఉన్నప్పుడు. ఈ అదనపు పోర్ఫిరిన్ చర్మంలో పేరుకుపోతుంది, ఇది చర్మాన్ని సున్నితంగా మార్చి... బొబ్బలు, మచ్చలు ఏర్పడేలా చేస్తుంది.
మెడ నల్లబడిందా.. ఫ్యాటీ లివర్, లివర్ పనితీరులో లోపం, శరీరంలో అధిక ఇన్సులిన్ ఉత్పత్తి అవ్వడం వల్ల.. ఇన్సులిన్ నిరోధకత ఎదురవుతుంది. ఇది అకాంథోసిస్ నైగ్రికన్స్‌కు దారితీస్తుంది. దీని కారణంగా మెడ నల్లబడే అవకాశం ఉంది. రక్తం గడ్డకట్టదు.. రక్తం గడ్డకట్టడానికి అవసరమైన ప్రోటీన్లను ఉత్పత్తి చేయడంలో కాలేయం కీలక పాత్ర పోషిస్తుంది. లివర్ పనితీరులో లోపం ఉంటే.. రక్తం గడ్డకట్టే ప్రోటీన్‌లన్ను ఉత్పత్తి చేసే సామర్థ్యం తగ్గుతుంది. దీని కారణంగా చిన్న గాయాలు కూడా పెద్దగా మారతాయి. అంతేకాకుండా, గాయాల నుంచి ఎక్కువ కాలం రక్తస్రావం జరుగుతుంది.






# ఎక్కువ రోజులు ఫ్రెష్‌గా ఉంటాయ్..!

ఆకుకూరలు పోషకాల పవర్‌హౌస్. తోటకూర, పాలకూర, మెంతి, బచ్చలి, గోంగూర.. లాంటి ఆకుకూరల్లో పొటాషియం, మెగ్నీషియం, సోడియం, కాల్షియం, ఐరన్, ఫోలేట్, ప్రొటీన్లు, విటమిన్లు వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా వీటిలో ఉన్న ఫైబర్ జీర్ణక్రియకు తోడ్పడుతుంది. వీటిలోని సి, ఇ విటమిన్లు, బీటా కెరొటిన్ కంటిచూపును మెరుగుపరుస్తాయి, యాంటీఆక్సిడెంట్లు గాయాలను తగ్గిస్తాయి. అందుకే.. మన ఆహారంలో తరచూ ఆకుకూరలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. చాలామంది వారానికి సరిపడా ఆకుకూర ఒకేసారి కొనుక్కుంటూ ఉంటారు. అయితే, కొన్ని సార్లు ఫ్రిజ్‌లో పెట్టినా.. ఆకుకూరలు పాడవుతూ ఉంటాయి. కొన్ని సింపుల్ టిప్స్ ఫాలో అయితే, ఆకుకూరలను ఎక్కువ రోజులు స్టోర్ చేసుకోవచ్చు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.
టవల్‌లో చుట్టండి.. ఆకుకూరలు త్వరగా పాడవ్వడానికి ముఖ్యమైన కారణం.. అధిక తేమ. మీరు ఆకుకూరలను స్టోర్ చేసుకోవడానికి, ముందుగా ఆకులు పొడిగా ఉండేలా చూసుకోండి. దెబ్బతిన్న, చెడిపోయిన ఆకులను క్లీన్ చేయండి. ఆ తర్వాత శుభ్రమైన క్లాత్‌లో చుట్టి రిఫ్రిజిరేటరలో పెట్టండి. ఇలా చేస్తే.. ఆకుకూరలు పాడవకుండా ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి. న్యూస్ పేపర్ వాడండి.. మీరు ఆకుకూరలు కొన్న తర్వాత.. ముందుగా వాటిలోని చెడిపోయిన ఆకులను తీసి క్లీన్ చేయండి. ఆ తర్వాత, కాడలు కత్తిరించండి. వీటిని న్యూస్ పేపర్‌లో పెట్టి రోల్ చేయండి. ఈ రోల్‌ను జిప్-లాక్ బ్యాగ్‌లో ఉంచండి. సీల్ చేసే ముందు బ్యాగ్ నుంచి లోపల గాలి లేకుండా చూసుకోండి. ఈ బ్యాగ్‌ను రిఫ్రిజిరేటర్‌లో స్టోర్ చేయండి. ఇలా చేస్తే ఆకుకూరలు వారం అంతా ఫ్రెష్‌గా ఉంటాయి. పండ్లకు దూరంగా పెట్టండి.. యాపిల్స్, అరటిపండ్లు, కివీస్ వంటి పండ్లు ఇథిలీన్ గ్యాస్‌ను రిలీజ్ చేస్తాయి.



ఇది పండ్లు, కూరగాయలు సహజంగా పండించడానికి సహాయపడుతుంది. బచ్చలికూర ఎక్కువ రోజులు ఫ్రెష్‌గా ఉండాలంటే.. ఇథిలీన్ గ్యాస్ రిలీజ్ చేసే పండ్లకు దూరంగా గాలి చొరబడని కంటైనర్‌లో స్టోర్ చేయాలి. ఫ్రీజ్ చేయండి.. ఆకుకూరలు ఎక్కువ కాలం నిల్వ ఉండాలంటే.. ఆకులను కత్తిరించి జిప్ - లాక్ బ్యాగ్‌లో ఉంచండి. దీన్ని ఫ్రీజర్‌లో స్టోర్ చేయవచ్చు. ఇలా చేస్తే.. ఆకుకూరలు ఎక్కువకాలం పాటు తాజాగా ఉంటాయి.

# పీరియడ్స్‌లో వచ్చే నొప్పి మాయం..



ఆడవారికి పీరియడ్స్ టైమ్‌లో నొప్పులతో బాధపడతారు. అలాంటప్పుడు కొన్ని యోగాసనాలు సమస్యల్ని దూరం చేస్తాయి. అవి ఏంటో ఇప్పుడు చూద్దాం.
పీరియడ్స్ టైమ్‌లో చాలా మందిక శరీరంలో నొప్పులు వస్తుంటాయి. ఇలాంటప్పుడు యోగా సమస్యని తగ్గిస్తుంది. ముఖ్యంగా కొన్ని ఆసనాలు చేయడం వల్ల సమస్య చాలా త్వరగా తగ్గిపోతుంది. అవేంటంటే.. బాలాసనం చేయడానికి ముందుగా వజ్రాసనంలో కూర్చోండి. తర్వాత రెండు చేతులని పైకి లేపి ముందుకు వంచండి కిందకి వంగుతూ నుదిటిని నేలకు తాకేలా రెండు చేతులని చాచాలి. ఇలా ఉండగలిగేంతసేపు ఉండాలి.
పాదాలను నేలపై చాచి కూర్చొడి. తర్వాత రెండు అరచేతులని నేలపై ఆనించి నడుముని కాస్త పైకి లేపాలి పెల్విక్ ప్రాంతాన్ని బలంగా చేయడానికి చేతులు, మడమలని బలంగా ఉంచాలి.
ఇలా చేయడం వల్ల గర్భాశయం రిలాక్స్ అవుతుంది. దీంతో రక్తప్రసరణ మెరుగవుతుంది. దీనిని ప్లాంక్ పొజిషన్ అని కూడా చేయొచ్చు. ఈ వర్కౌట్ చేతులు, కాళ్ల ఆధారంగా బరువుని బ్యాలెన్స్ చేస్తుంది. ముందుగా బోర్లా పడుకుని చేతులు, కాళ్ళ ఆధారంగా బరువుని పైకి లేపాలి. అలానే బరువుని బ్యాలెన్స్ చేయాలి. ఈ ఆసనాలు చేస్తే ఎముకలు బలంగా మారతాయి.
ముందుగా కాళ్ళని ముందుకు చాచి కూర్చోండి. తర్వాత చేతులతో పాదాలను పట్టుకుంటూ ముందుకు వంగండి. కానీ, తుంటిని, తొడలను వంచొద్దు. పాదాలను తాకేటప్పుడు కూడా శ్వాస పీల్చుకోవాలి. ఎక్కువసేపు ఇదే ఆసనంలో ఉండి సాధారణ స్థితికి రావాలి. ఇలా 5 నుంచి 10 సార్లు చేయాలి.





ఉదయం న్యూస్





# ఆ విషయంలో మాత్రం నెం.1



'హిట్: ది థర్డ్ కేస్' టీజర్ యూట్యూబ్‌లో విడుదలైన 24 గంటల్లోనే 16 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. మీడియం రేంజ్ హీరోలలో ఇదే హయ్యెస్ట్ అని నాని ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' మూవీ తెలుగు టీజర్ రిలీజైన 13 రోజుల్లో 15 మిలియన్ల వ్యూస్ తెచ్చుకుంటే, 'హిట్ 3' సినిమా కేవలం ఒక్క రోజులోనే ఆ రికార్డును బీట్ చేసిందని అంటున్నారు. అయితే లైక్స్ విషయంలో మాత్రం నాని చిత్రం అఖిల్ అక్కినేని 'ఏజెంట్' టీజర్ రికార్డును బ్రేక్ చేయలేకపోయింది. దీంతో అయ్యగారే నెం.1 అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

ఇప్పటికైతే 'హిట్ 3' మూవీ టీజర్ 22 మిలియన్లకు పైగా వ్యూస్, 455K లైక్స్ తో యూట్యూబ్ ట్రెండింగ్ లిస్టులో టాప్ లో ఉంది. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా ఈ చిత్రం రూపొందుతోంది. ఫస్ట్ పార్ట్ లో విశ్వక్ సేన్, 'హిట్ 2'లో అడివి శేష్ హీరోలుగా నటించారు. ఇప్పుడు థర్డ్ పార్ట్ లో నాని పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా థర్డ్ కేసుని డీల్ చేయబోతున్నాడు. ఆయన పాత్ర ఎలా ఉంటుందనేది టీజర్ లో శాంపిల్ గా చూపించారు. తొలి రెండు సినిమాల్లో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ కు ప్రాధాన్యత ఇస్తే, ఈ కేసులో మాత్రం హీరో క్యారెక్టరైజేషన్ ను ఎలివేట్ చేసినట్లు కనిపిస్తోంది. 'హిట్ 3' మూవీ టీజర్ లో 'యానిమల్' 'కిల్' 'మార్కో' సినిమాల రేంజ్ లో వైలెంట్ సీన్స్ కూడా పెట్టారు. ఒకరకంగా నాని నుంచి అసలు ఇలాంటి సన్నివేశాలను ఎవరూ ఊహించలేదు. అందుకే అతన్ని ఆదరించే ఫ్యామిలీ ఆడియన్స్ ఇలాంటి హింస, రక్తపాతాన్ని ఎలా తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. ఇందులో నాని సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమా, యునానిమ స్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సమ్మర్ కానుకగా మే 1, 2025న విడుదల చేస్తామని మేకర్స్.

# రజినీకాంత్‌కి కథ చెప్పిన శ్రీకాంత్ అడ్డాల..





'కొత్త బంగారులోకం' చిత్రంతో డైరెక్టర్‌గా అవతారమెత్తారు శ్రీకాంత్ అడ్డాల. ఈ సినిమా సూపర్ హిట్ అయిన తర్వాత కూడా వెంటనే ఏ చిత్రం చేయలేదు శ్రీకాంత్. నాలుగేళ్లు గ్యాప్ తీసుకొని ఏకంగా మహేష్ బాబు-వెంకటేష్ లాంటి స్టార్ హీరోలతో 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' అనే క్లాసిక్ చిత్రాన్ని తీశారు. అసలు మహేష్ బాబుతో ఇలాంటి సినిమా ట్రై చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే బాక్సాఫీస్ దగ్గర కూడా ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయింది. దాదాపు దశాబ్ద కాలం దాటిపోయినా ఇప్పటికీ టీవీలో, యూట్యూబ్‌లో ఈ చిత్రం చూస్తూనే ఉన్నారు ఆడియన్స్.

మరోవైపు ఈ సినిమాని మార్చి 7న రీరిలీజ్ కూడా చేస్తున్నారు. మరోసారి ఈ క్లాసిక్‌ని థియేటర్లో చూసేందుకు ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇలాంటి వేళ ఈ సినిమాకి సంబంధించిన ఓ విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఓ కీలకపాత్ర కోసం సూపర్ స్టార్ రజినీకాంత్‌కి కథ నెరేట్ చేశారట శ్రీకాంత్ అడ్డాల. ఇది ఓ పాత ఇంటర్వ్యూ.. ఇందులో మీ జీవితంలో ఆడియన్స్‌కి తెలియని ఓ సీక్రెట్ గురించి చెప్పండి అంటూ యాంకర్ అడిగింది. దీంతో మైండ్ బ్లోయింగ్ విషయం చెప్పారు శ్రీకాంత్ అడ్డాల. "నేను సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు కథని రజినీకాంత్ గారికి చెప్పాను. అందులో మహేష్ బాబు-వెంకటేష్ తండ్రి పాత్ర కోసం రజినీ సార్ దగ్గరికి వెళ్లాను. ఈ విషయం బయట ఎవరికీ తెలీదు. వీళ్లిద్దరికీ తండ్రిగా రజినీ గారు ఉంటే బావుంటుందని అనిపించింది. రాఘవేంద్ర కళ్యాణ మండపం అని చెన్నైలో ఉంటుంది. అందులోనూ ఇలాంటి మంచి పాత్ర చేయాలని ఉంది అన్నారు. ఇక అన్నింటికంటే షాకింగ్ ఏంటంటే నేను కథ చెప్పడానికి వెళ్లి కూర్చుంటే ఆయనే వచ్చారు. కానీ నేను ఆయనని గుర్తుపట్టలేదు. ఆయన మామూలుగా ఉన్నారు. మంచినీళ్లు కావాలా అన్నారు. నేను ఎవరో అనుకొని పర్లేదండి అన్నాను. ఒక మనిషిని చూసి నవ్వుతూ ముందు కెళ్లిపోయే క్యారెక్టర్ కదా.. ఒక రిక్షావోడి నుంచి కోటీశ్వరుడి వరకూ అందరూ ఆ పాత్రకి కనెక్ట్ అయిపోవాలి. పైగా నేను ఎలాగో పెద్ద హీరోలతో సాదాసీదాగా సినిమా చేస్తున్నాను.. సో తండ్రి పాత్రకి రజినీ గారిని ఎందుకు పెట్టకూడదు అనిపించి దిల్ రాజు గారిని అడిగాను. శంకర్ గారి ద్వారా ఆయన ఏదో రికమెండ్ చేయించారు.. కేవలం ఆరోగ్యం సహకరించకపోవడం వల్లే నేను చేయలేకపోతు న్నాను.. ఏమనుకోకండి అని రజినీ కాంత్ అన్నారు." అంటూ శ్రీకాంత్ అడ్డాల అన్నారు.

# ప్రభాస్ పేరుతో ఊరు..

'బాహుబలి' సినిమాల తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పాపులారిటీ వరల్డ్ వైడ్‌గా పాకింది. మేడమ్ టుస్సాడ్స్, లండన్ మ్యూజియంలలో మైనపు ప్రతిమ ఉన్న తొలి తెలుగు స్టార్ హీరో డార్లింగే. ఇండియాలో ఆయన్ను ఆరాధించే వాళ్ళు ఉన్నట్లే, ఇతర దేశాల్లోనూ ఫ్యాన్స్ ఉన్నారు. ప్రస్తుతం ఇండియన్ సినిమాలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే హీరోలలో ప్రభాస్ ముందు వరుసలో ఉంటారు. అయితే రెబల్ స్టార్ పేరిట ఒక గ్రామం ఉందన్న విషయం మీకు తెలుసా?. అది ఎక్కడ ఉంది? ఆ ఊరు విశేషాలేంటో మీరూ ఓ లుక్కేయండి.

రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాలిన పనిలేదు. ఆయనకు ఇండియాలోనే కాదు, దేశ విదేశాల్లోనూ విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. 'బాహుబలి' సినిమాతో పాన్ ఇండియా స్టార్ గా మారిన డార్లింగ్.. 'బాహుబలి 2' చిత్రంతో గ్లోబల్ వైడ్ గా పాపులారిటీ సంపాదించుకున్నాడు. దాన్ని కాపాడుకునేలా భారీ ప్రాజెక్ట్స్ సెట్ చేసుకుంటూ ముందుకు సాగుతున్నాడు. అయితే ప్రభాస్ పేరుతో ఏకంగా ఓ ఊరు ఉందనే సంగతి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

అవును.. మీరు విన్నది నిజమే. 'ప్రభాస్' పేరుతో ఓ విలేజ్ ఉంది. అది ఎక్కడో కాదు.. భారతదేశానికి పొరుగు దేశమైన నేపాల్ లోనే ఉంది. ఈ విషయం ఓ మోటో బ్లాగర్ కారణంగా తాజాగా బయటకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆ వ్యక్తి.. నేపాల్ లో పర్యటిస్తున్నాడు. బైక్ రైడింగ్ చేస్తున్న అతనికి అనుకోకుండా 'ప్రభాస్' అనే పేరుతో ఊరు కనిపించింది. దీంతో షాకై వెంటనే తన కెమెరాలో బంధించాడు. వీడియో తీసి వెంటనే సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఇంకేముంది అది కాస్తా క్షణాల్లోనే నెట్టింట వైరల్ గా మారింది.

అయితే నేపాల్ లో ఆ ఊరికి 'ప్రభాస్' అనే పేరు ఎందుకు వచ్చిందనేది తెలియదు కానీ.. పక్క దేశంలో ఒక విలేజ్ కి టాలీవుడ్ హీరో పేరు పెట్టడం నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇది చూసి డార్లింగ్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. తమ అభిమాన హీరో పేరుని నేపాలీలు తమ గ్రామానికి పెట్టుకున్నారంటూ ఈ వీడియోని ఫ్యాన్స్ గ్రూపుల్లో షేర్ చేస్తున్నారు. మరికొందరు మాత్రం ఆ విలేజ్ విశేషాలు తెలుసుకోడానికి ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. అసలు ఆ ఊరికి ప్రభాస్ అనే పేరు ఎలా వచ్చిందని ఇంటర్నెట్ లో తెగ సెర్చ్ చేస్తున్నారు. 'ప్రభాస్' అనే పదానికి భారతీయ భాషల్లో అనేక అర్థాలు ఉన్నాయి. నేపాల్ లో ఆ పేరుకి ఎలాంటి మీనింగ్ ఉందో మరి.

నిజానికి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కు నేపాల్ దేశంలోనూ ఫ్యాన్స్ ఉన్నారు. 'బాహుబలి 2', 'సలార్', 'కల్కి 2898 ఏడీ' సినిమాలు అక్కడ కూడా మంచి వసూళ్లను సాధించాయి. ప్రస్తుతం ఆయన మారుతి దర్శకత్వంలో 'ది రాజాసాబ్' అనే రొమాంటిక్ హార్రర్ థ్రిల్లర్ లో నటిస్తున్నాడు. అలానే హను రాఘవపూడి డైరెక్షన్ లో ఓ హిస్టారికల్ ఫిక్షన్ మూవీ చేస్తున్నాడు. దీనికి 'ఫౌజీ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇక సందీప్ రెడ్డి వంగాతో 'స్పిరిట్.. నాగ్ అశ్విన్ తో 'కల్కి 2' చిత్రాలు డార్లింగ్ లైనప్ లో ఉన్నాయి. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ప్రభాస్ ఓ సినిమా చేస్తారనే టాక్ నడుస్తోంది.


# భార్యతో విడాకుల పుకార్లు..



టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి ఓవైపు సినిమాల్లో హీరోగా నటిస్తూనే, మరోవైపు విలన్ రోల్స్ తో అదరగొడుతున్నాడు. ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'అఖండ 2' చిత్రంలో విలన్ గా నటిస్తున్నాడు. అంతకంటే ముందుగా ఇప్పుడు 'శబ్దం' సినిమాతో హీరోగా ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యాడు. ఫిబ్రవరి 28న ఈ మూవీ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో తెలుగులో అగ్రెసివ్ గా ప్రమోషన్స్ చేస్తున్న ఆది.. లేటెస్టుగా ఓ ఇంటర్వ్యూలో తన పర్సనల్ లైఫ్ గురించి మాట్లాడారు. తన భార్య నిక్కీ గల్రానీతో విడాకులు తీసుకోబోతున్నట్లు వచ్చిన రూమర్స్ పై స్పందించాడు.

"సినిమాల్లో చాలా క్యారెక్టర్స్ చేయడం వల్ల నటీనటులు సెన్సిటివ్ గా తయారవ్వరు. ఇంకా స్ట్రాంగ్ గా అవుతారు. డైలీ మేం రెండు వందల మందితో పని చేస్తుంటాం. మనకి అందరూ మర్యాద ఇవ్వాలని లేదు. సినీ లైఫ్ స్టైల్ లో చాలా స్ట్రాంగ్ అవుతాం. నిక్కీ గల్రానీ నేను విడాకులు తీసుకోబోతున్నట్లు వార్తలు చూసినప్పుడు నాకు షాకింగ్ గా అనిపించింది. అసలు సంబంధమే లేకుండా ఇలాంటి వార్తలు రాసాడు.. ఎవడు వీడు? అనుకున్నాను. ఏదైనా ఉంటే రాయడం వరకూ ఓకే. కానీ సంబంధమే లేకుండా రాసాడు కాబట్టి, అతనెవరో తెలుసుకోవాలని అనుకున్నాను. ఆ తర్వాత అతని అకౌంట్ లో ముందుటి వీడియోలు చూసి, అలాంటి వాళ్ళని పట్టించుకోకూడదు అనిపించింది. వాళ్ళకి అంత ఇంపార్టెంట్ ఇవ్వకూడ దు అనుకున్నాను. ఒక వ్యక్తి ఎక్కడో కూర్చొని ఏమీ తెలియకుండా ఒక విషయా న్ని చెప్పాడంటే, అతన్ని అతనే సీరియస్ గా తీసుకోవడం లేదని అర్థం. వాడ్ని మనం ఎందుకు సీరియస్ గా తీసుకోవాలని వదిలేసాను" అని ఆది పినిశెట్టి చెప్పాడు. అయితే ఇలాంటివి చూసినప్పుడు వెంటనే కాస్త బాధ కలుగుతుందని, కొన్ని నిమిషాల తర్వాత దాన్ని దాటేసి వచ్చేస్తామని ఆది అన్నారు. నిక్కీ గల్రానీ గురించి చెబుతూ.. "ఫస్ట్ తను నాకు మంచి ఫ్రెండ్. ఆ తర్వాత నా ఫ్యామిలీతో మంచి బాండింగ్ ఏర్పరచుకుంది. నిజంగానే వాళ్ళు ఆమెను ఇష్టపడ్డారు.. ఆమె కూడా వాళ్ళని అంతే లైక్ చేసింది. నిక్కీ చాలా రెస్పాన్సిబుల్ పర్సన్. తన పనేంటి? ఏమేమి చేయాలి అనేది చాలా నీట్ గా ప్లాన్ చేసుకుంటుంది. అదే సమయంలో చాలా సరదాగా ఉంటుంది. ఇద్దరం కలిసి చాలా ట్రావెల్ చేసాం. జీవిత భాగస్వామిగా కంటే ఒక ఫ్రెండ్ తో ఉంటున్న ఫీలింగ్ వస్తుంది. ఇలాంటి విషయాలే మమ్మల్ని జీవితంలో మరో అడుగు వేయడానికి కారణమయ్యాయని అనుకుంటా" అని ఆది చెప్పుకొచ్చాడు.

# ఇక సినిమాలకు విరామం ఉండదు



తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో స్టార్ నటి సమంత ఒకరు. అయితే, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు లాంగ్ బ్రేక్ ఇచ్చింది. ఇంతలోనే తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించడం.. తన మాజీ భర్త రెండో పెళ్లి చేసుకోవడం సామ్‌ను తీవ్రంగా బాధించాయి. వీటన్నింటి నుంచి తేరుకుని ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారింది. వరుణ్ ధావన్‌తో కలిసి 'సిటాడెల్ : హనీ బన్నీ' వెబ్‌సిరీస్‌లో మెరిసిన సమంత.. ప్రస్తుతం రాజ్ అండ్ డీకే తెరకెక్కిస్తున్న వెబ్ సిరీస్ 'రక్త్ బ్రహ్మాండ్' షూట్‌లో జాయిన్ అయింది.

ఈ నేపథ్యంలో కొంతకాలం విరామం తర్వాత మళ్లీ సినిమాల్లోకి రావడం పట్ల సమంత స్పందించారు. ఇకపై విరామం తీసుకోనని ప్రకటించారు. యాక్టింగ్ తన ఫస్ట్ లవ్ అని పేర్కొన్నారు. 'సినిమాలు నా మొదటి ప్రేమ. నేను ఇకపై నటనకు విరామం తీసుకోను. ఇప్పటికే చాలా గ్యాప్ ఇచ్చాను. తిరిగి మీ సామ్ మీ ముందుకు వరుస చిత్రాలతో వస్తుంది' అని ప్రకటించింది. ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్' పూర్తి చేసే పనిలో ఉన్నట్లు తెలిపింది. ఆ తర్వాత మరో చిత్రం కూడా రెండు నెలల్లో సెట్స్ మీదకు వెళ్తుందని పేర్కొంది. కాగా, విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత.

# లైట్ తీసుకోమని చెప్పా



సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ హీరోగా నటించిన సినిమా 'యానిమల్'. 2023 డిసెంబర్ లో రిలీజైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. వరల్డ్ వైడ్ గా రూ. 900 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. అయితే బ్లాక్ బస్టర్ హిట్టయిన ఈ సినిమాపై కొందరు బాలీవుడ్ సినీ ప్రముఖులు, క్రిటిక్స్ తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. వైలెన్స్ మరీ ఎక్కువైందని, మహిళలను తక్కువ చేసి చూపించారంటూ సందీప్ వంగాపై ట్రోల్స్ చేసారు. అదే సమయంలో హీరో రణబీర్ ని మాత్రం మెచ్చుకున్నారు. దీనిపై దర్శకుడు తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడాడు. బాలీవుడ్ ప్రముఖులపై కీలక వ్యాఖ్యలు చేసాడు.

"యానిమల్ సినిమాని ఫిలిం ఇండస్ట్రీ జనాలే చాలా బ్యాడ్ గా విమర్శించారు. కానీ రణబీర్ కపూర్ ను మాత్రం మెచ్చుకున్నారు. నేను రణబీర్ మీద జెలసీ ఫీల్ అవ్వడం లేదు. కానీ విషయం ఏమిటంటే రణ్‌బీర్ తెలివైన వ్యక్తే .. మరి రైటర్, డైరెక్టర్ పరిస్థితేంటి? నాకు ఈ తేడా అర్థం కాలేదు. వాళ్లంతా రణబీర్ తో కలిసి పని చేయాలనుకుంటున్నారని నాకు క్లియర్ గా అర్థమైంది. నేను ఈ ఇండస్ట్రీకి కొత్త కాబట్టి నన్ను విమర్శించడం చాలా ఈజీ. ఒక ఫిలిం మేకర్ రెండు మూడు సంవత్సరాల్లో ఒక సినిమా మాత్రమే చేయగలడు. అదే యాక్టర్ అయితే ఐదు సినిమాల్లో కనిపిస్తాడు. అక్కడ ఎక్కువ పని ఉంటుంది కాబట్టి అతన్ని ఏమీ అనరు. ఇది నిజం" అని సందీప్ వంగా అన్నారు.

"తెలుగు ఇండస్ట్రీ నుంచి వచ్చారు కాబట్టి, బాలీవుడ్‌లో అవుట్ సైడర్ గా ట్రీట్ చేస్తున్నారా?" అని ప్రశ్నించగా.. "అలా ఏమీ లేదు. అవుట్ సైడర్, ఇన్సైడర్ అనేది నేను అసలు నమ్మను. నేనెప్పుడూ అవుట్ సైడర్ లా భావించలేదు. ఎవరైనా సినిమా తీయొచ్చు. కానీ ఇక్కడ గ్యాంగ్, అసమానతలు ఉన్నాయనేది స్పష్టమైంది. ఎక్కడైనా అలానే ఉంటుంది. నువ్వు ఎల్కేజీ నుంచి ఒక స్కూల్ లో చదువుతున్నప్పుడు, నేను తొమ్మిది లేదా పదో తరగతిలో జాయిన్ అయినప్పుడు నువ్వు సీనియర్ అనే అనుకుంటావ్ కదా? ఇదీ అలాంటిదే" అని సందీప్ సమాధానమిచ్చాడు. తాను డైరెక్ట్ చేసిన 'కబీర్ సింగ్' సినిమాలో నటించాడనే కారణంతో ఒక నటుడికి ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ అవకాశం ఇవ్వలేదని తెలిపాడు.

"కబీర్ సింగ్ సినిమాలో నటించిన పాపులర్ యాక్టర్ ఒకరు.. బాంబేలో ఓ పెద్ద ప్రొడక్షన్ కంపెనీకి ఆడిషన్ ఇవ్వడానికి వెళ్ళారు. 'నువ్వు కబీర్ సింగ్ మూవీలో ఉన్నావ్ కదా.. మేము నిన్ను తీసుకోవడం లేదు' అని చెప్పి పంపించేశారు. అతను నాకు ఫోన్ చేసి చెప్తే లైట్ తీసుకోమని చెప్పా. వెనక్కి వెళ్లి సందీప్ తో రణబీర్ కపూర్ వర్క్ చేస్తున్నాడని చెప్పమని చెప్పా. ఇప్పుడు వాళ్ళు రణబీర్ కపూర్ కి చెప్తారా? త్రిప్తిని, రష్మికని తీసుకోవద్దని.. విశాల్ మిశ్రాని తీసుకోవద్దని చెప్పగలరా?. ఇలాంటివి నాకు చాలా చిరాకుగా అనిపిస్తాయి. అసలు వాటిని మాటల్లో చెప్పలేను. ఆ యాక్టర్ ఎక్కడి నుంచో వచ్చి నా సినిమాలో నటించి అంతో ఇంతో గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇంకా ముందుకు వెళ్లాలని ఆడిషన్ కి వెళ్తే, నా సినిమాలో వర్క్ చేస్తే తీసుకోనని పంపించేశారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,